జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 56 | హైదరాబాద్, మే 12 శుక్రవారం 2023 | 8 పేజీలు | వెల: 5.00

# జాతీయ పోరులో కేసీఆర్ పథకాల జోరు..




హైదరాబాద్, : కర్ణాటక ఫలితాల తర్వాత దేశ రాజకీయాల్లో తెలంగాణ సర్కార్ అమలు చేస్తున్న పథకాల రికార్డులు కీలక చర్చనీయాంశాలుగా మారను న్నాయి. రాష్ట్ర ప్రజల సంక్షేమమే అజెండాగా, అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో యావత్ దేశమే ఆశ్చర్యపోయే పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న తీరు సరిహద్దు రాష్ట్రాల్లో ప్రజల డిమాండ్లుగా మారనున్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రైతుబంధు, రైతుబీమా, ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు తదితర పథకాలు దేశ రాజకీయాల్లో జాతీయ పార్టీల ఎన్నికల ఎజెండాలో కీలక భాగస్వామ్యం కానున్నాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రైతుబంధు పథకానికి నేటితో ఐదేళ్లకు చేరింది. సీఎం కేసీఆర్ మలి విడత ప్రభుత్వంలో అన్ని సంక్షేమ పథకాల్లోనూ లబ్ధిదారుల సంఖ్య 10 నుంచి 25 శాతం వరకు పెరిగింది. రైతుబంధు పథకంలో 48 లక్షల నుంచి 56 లక్షలకు లబ్ధిదారులు పెరిగారు. ఇదే తరహాలో అన్ని సంక్షేమ పథకాల్లో లబ్ధిదారుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. ఈ ఏడాది మరింత పెరిగే అవకాశాలున్నాయి. 58 లక్షలుగా ఉన్న రైతుబీమా లబ్ధిదారుల సంఖ్య ప్రస్తుతం 62 లక్షలు దాటింది. అలాగే సామాజిక భద్రత పెన్షన్లు పొందుతున్న వయో వృద్ధుల సంఖ్య దాదాపు 14 లక్షలు ఉండగా, ఈ ఏడాది మరో లక్ష పెరిగినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. వికలాంగ పెన్షన్ లబ్ధిదారులు 5 లక్షలు ఉండగా, అక్కడక్కడ మిగిలి ఉన్న అర్హులను గుర్తించగా, మరో 50వేల మంది అదనంగా ఈ జాబితాలో చేరారు. వితంతు పెన్షన్ పొందుతున్న లబ్ధిదారుల సంఖ్య కూడా 14.50 లక్షలు ఉండగా, మరో 60వేల మంది అదనంగా చేరినట్లు లెక్కలున్నాయి. సామాజిక భద్రత పెన్షన్లు పొందుతున్న వయో వృద్ధుల సంఖ్య దాదాపు 14 లక్షలు ఉండగా, ఈ ఏడాది మరో లక్ష పెరిగినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. వికలాంగ పెన్షన్ లబ్ధిదారులు 5 లక్షలు ఉండగా, అక్కడక్కడ మిగిలి ఉన్న అర్హులను గుర్తించగా, మరో 50వేల మంది అదనంగా ఈ జాబితాలో చేరారు. (మిగతా 2లో..)

### రేపే కర్ణాటక ఎన్నికల ఫలితాలు..

# తెలంగాణతో ఈ లింక్ ఏంటి?

హైదరాబాద్, : యావత్ దేశం ఉత్కంఠగా ఎదురుచూస్తున్న కర్ణాటక ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడనున్నాయి. దాదాపు ఎగ్జిట్ పోల్స్ అన్నీ కాంగ్రెస్ వైపే మొగ్గుచూపాయి. ఒకటి రెండు పోల్స్ మాత్రమే బీజేపీకి ఎక్కువ సీట్లు వస్తాయని అంచనా వేశాయి. జేడీఎస్ కూడా గణనీయ సంఖ్యలో సీట్లు గెలుచుకుంటుందని లెక్కలు వేశాయి. మొత్తంగా ఎగ్జిట్ పోల్స్‌ను విశ్లేషిస్తే హంగ్ ఏర్పడినా ఆశ్చర్యం లేదనిపిస్తోంది. ఈ కారణంగానే కన్నడిగుల తీర్పు ఎలా ఉండబోతోంది?, అక్కడ గద్దెనెక్కే పార్టీ ఏది?, తదుపరి ముఖ్యమంత్రి ఎవరు? అనే ఉత్కంఠ రేకెత్తిస్తోంది. అయితే మరికొన్ని గంటల్లోనే దీనికి తెరపడనుంది. నిజానికి కర్ణాటక ఫలితంపై దేశవ్యాప్తంగా ఆసక్తి




కనిపిస్తున్నప్పటికీ... ప్రత్యేకించి తెలంగాణలో ఇంకాస్త ఎక్కువ ఆసక్తి నెలకొంది. కన్నడ తీర్పు రాబోయే తెలంగాణ ఎన్నికలపై ప్రభావం చూపుతుందని, అక్కడి ఫలితమే ఇక్కడ ప్రతిబింబిస్తుందంటూ మొదటి నుంచి డిబేట్ నడిచింది. ఫలితాల ముందు ఈ చర్చ మరింత జోరందుకుంది. మరి ఇందుకు కారణాలు ఏమిటి? నిజంగా అక్కడి ఫలితం ఇక్కడ పార్టీలను ప్రభావితం చేస్తుందా?. కర్ణాటక ఎన్నికలతో తెలంగాణ ఎన్నికలను ముడివేయడం దేనికి? అనే ఆసక్తికర విషయాలను ఈ కథనంలో చూద్దాం.. కర్ణాటక ఎన్నికలు జరిగిన 6 నెలల తర్వాత.. అంటే ఈ ఏడాది చివరిలో తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరగబోతున్నాయి. దక్షిణాదిలో కర్ణాటక తర్వాత ఎన్నికలకు సిద్ధమవుతున్న రాష్ట్రం తెలంగాణయే. అక్కడి పరిస్థితులు ఇక్కడి పరిస్థితులు ఒకే మాదిరిగా ఉంటాయని, అక్కడా ఇక్కడా ప్రధానంగా మూడు పార్టీల మధ్యే పోటీ నెలకొనడం, అందునా బీజేపీ, కాంగ్రెస్‌లు బరిలో ఉండడం ఈ చర్చకు ఆజ్యం పోసిన ప్రధాన కారణాలుగా ఉన్నాయి. అక్కడ ఫలితమే ఇక్కడ ప్రతిబింబిస్తుందనే చర్చ ఇందులో భాగమే. కన్నడనాట కాంగ్రెస్ గెలిస్తే ఇక్కడ కాంగ్రెస్‌కు సానుకూలమవుతుందని... ఒకవేళ అక్కడ బీజేపీ గెలిస్తే ఇక్కడ బీజేపీకి మైలేజ్ లభిస్తుందని... బీఆర్ఎస్ గెలుపు అవకాశాలు సన్నగిల్లుతాయని ఇలా రకరకాల విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అయితే.. కర్ణాటక ఎన్నికల ఫలితాలు తెలంగాణలో ఏ పార్టీకి సానుకూలం?.. (మిగతా 2లో..)

# చంచల్ గూడ జైలు నుంచి రేణుక రిలీజ్






హైదరాబాద్ :రాష్ట్రంలో సంచలనం సృష్టించిన టీఎస్ పీఎస్ సీ కేసులో ఏ3 నిందితురాలు రేణుక రాథోడ్ చంచల్ గూడ జైలు నుంచి రిలీజ్ అయ్యారు. రేణుక తరపు న్యాయవాది బెయిల్ ఆర్డర్ కాపీని చంచల్ గూడ జైలు సూపరింటెండెంట్ కు అందించడంతో జైలు అధికారులు ఆమెను ఇవాళ రిలీజ్ చేశారు. రేణుకకు నాంపల్లి కోర్టు మే 11న షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. రూ. 50వేల పూచీకత్తు, పాస్ పోర్టు సమర్పించాలని, ప్రతి సోమ, బుధ, శుక్రవారాల్లో సిట్ ఎదుట హాజరు కావాలని కోర్టు రేణుకను ఆదేశించింది. మార్చి 23 న రేణుకను అరెస్ట్ చేశారు పోలీసులు.గతంలో కూడా రేణుక బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా కోర్టు దానిని తిరస్కరించింది. రేణుక అనారోగ్యం, మహిళ కావడం, కేసు కూడా చివరి దశలో ఉండటంతో రేణుకకు బెయిల్ మంజూరు చేయాలని ఆమె తరుపు లాయర్ గుమ్మకొండ శ్రీనివాసరావు కోర్టును కోరారు. దీంతో ఆమెకు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. ఇక, ఇదే కేసులో మరో ఇద్దరు నిందితులు.. రాజేందర్, రమేష్ కుమార్‌లకు కూడా కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన టీఎస్పీఎస్సీ క్వశ్చన్ పేపర్ లీకే కేసులో ఓవైపు ఈడీ, మరోవైపు సిట్ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇప్పటికే ఈ కేసులో 23 మందిని అరెస్టు చేసిన ఈడీ నిందితులను క్షుణ్ణంగా విచారిస్తోంది.



## సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో కేజ్రీవాల్ చర్యలు..

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పాలనాపరంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. సేవల కార్యదర్శి ఆశిష్ మోర్‌ను తొలగించారు. అలాగే పరిపాలనలో పునర్వ్యవస్థీకరణ చేపడతామని స్పష్టం చేశారు. ప్రజా పనులకు అడ్డంకిగా ఉన్న అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సక్రమంగా పని చేయని అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. అధికారుల బదిలీ, పోస్టింగ్ అధికారం ఎన్నికైన ప్రభుత్వానికే ఉంటుందన్నారు. ఎన్నికైన ప్రభుత్వం ద్వారా మాత్రమే అధికారులు పని చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో ఈ విషయం స్పష్టమైందని, ప్రజాస్వామ్యం మరోసారి గెలిచిందని పేర్కొన్నారు.

# తెలంగాణలో మావోయిస్టుల అలజడి..!

### రూ. 76 లక్షల నగదు, కిట్స్ తరలిస్తూ నలుగురు అరెస్టు..




తెలంగాణలో మావోయిస్టుల అలజడి కలకలం రేపుతోంది. ఇటీవల జగిత్యాల జిల్లాలో బెదిరింపు లేఖలు.. తాజాగా.. మావోయిస్టులకు డబ్బు తరలిస్తూ నలుగురు అరెస్టవ్వడం చర్చనీయాంశంగా మారింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిషేధిత మావోయిస్టులకు సహాయం చేస్తూ.. డబ్బులు చేరవేస్తున్న నలుగురిని కాటారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారి వద్ద నుంచి 76.57 లక్షల నగదుతో పాటు, స్కార్పియో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నాలుగుసెల్ ఫోన్లు, డిజిటల్ వాచ్చీలు, ఒక ట్యాబ్‌తో పాటు మెడికల్ కిట్, జిలిటెన్ స్టిక్స్ తదితర పేలుడు పదార్థాలను సైతం స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పి సురేందర్ రెడ్డి వెల్లడించారు.నిందితులు ప్రయాణిస్తున్న WB 94 P 4855 స్కార్పియో వాహనాన్ని సీజ్ చేశామని సురేందర్ రెడ్డి తెలిపారు. వీరికి సహాయం చేసిన మరికొంతమంది పరారీలో ఉన్నారని తెలిపారు. పరారీలో ఉన్న మరికొంతమంది నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామని త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు.కాగా.. తెలంగాణలో మళ్లీ మావోయిస్టుల అలజడి నేపథ్యంలో పోలీసులు హైఅలర్ట్ అయ్యారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోంది.

# కొత్త వారికి టిక్కెట్లు ఇస్తే మరి మాకు..? బిజెపిలో సీనియర్ల కలవరం



హైదరాబాద్, : ఇతర పార్టీల నుంచి నేతలను చేర్చుకుని టికెట్లను ఇస్తే తమ పరిస్థితి ఏంటీ..? అన్న ఆందోళన ఎప్పటినుంచే బీజేపీనే నమ్ముకున్న ముఖ్య, సీనియర్ నేతల్లో వ్యక్తమవుతోంది. పార్టీ కార్యక్రమాల కోసం నిధులు వెచ్చిస్తూ నియోజకవర్గంలో తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నంలో చాలా మంది బీజేపీ నేతలు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఇతర పార్టీల నుంచి రానున్న రోజుల్లో పేరున్న లీడర్స్ చేరనున్నారన్న వార్తలు ఎప్పటి నుంచో బీజేపీలో ఉన్న నేతల్లో గుబులు పుట్టిస్తోంది. తెలం గాణలో బీజేపీని బలోపేతం చేసే కార్యచరణలో భాగంగా రాష్ట్రంలోని ప్రధాన పార్టీల్లో అసంతృప్త, ముఖ్యనేతలపై కన్నేసింది. (మిగతా 2లో..)



## జాతీయ పోరులో కేసీఆర్ పథకాల జోరు..

(మొదటి పేజీ తరువాయి)

మొదటిసారి అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ సర్కార్ పథకాల్లో పారదర్శకతను పెంచేందుకు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి పనిచేసింది. ఆ తర్వాత ప్రభుత్వం ఖర్చు చేస్తున్న నిధులు నిజమైన లబ్ధిదారులకు చేరుతున్నాయా, లేదా అనే అంశంపై సీఎం కేసీఆర్ ప్రతీ సందర్భంలోనూ ఆరా తీశారు. ఇక దళితబంధు, రూ. 3 లక్షలు ఇంటికి ఆర్థిక సాయం పథకం అమలులోనూ సీఎం కేసీఆర్ స్వీయ పర్యవేక్షణ కొనసాగించాలని నిర్ణయించారు. ఈ దిశలోనే గ్రామ గ్రామాన సర్వేలు నిర్వహించి పథకాల అమలు, ప్రజాభిప్రాయంపై నివేదికలు తెప్పించుకున్నారు. అక్కడక్కడ ప్రభుత్వ పథకాలు దారి మళ్ళుతున్న అంశాలను, వ్యవస్థలో ఉన్న లోపాలను గుర్తించి వాటి దిద్దుబాటుకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వందశాతం సద్వినియోగం చేసుకుంటూ ప్రతి పథకంలోనూ ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేస్తున్నారు. ఎక్కడా మానవ ప్రమేయం లేకుండా, అవకతవకలకు వీలు లేని విధంగా, ప్రజలు అధికారులతో కలిసి లంచాలకు అవకాశం లేకుండా, మధ్యవర్తుల ప్రమేయం ఏమాత్రం లేకుండా పథకాల ద్వారా పొందే లబ్ధిని నేరుగా బ్యాంకు అకౌంట్‌లో జమచేసే వ్యవస్థను పలు పథకాల్లో ఆవిష్కరించారు. దేశానికే ఆదర్శంగా నిలిచిన మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాలతో పాటు రైతుబంధు, రైతుబీమా పథకాల్లో మరింత పారదర్శకత పెంచి మిగిలిన ఉన్న లబ్ధిదారులందరినీ గుర్తించి న్యాయం చేసేలా సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ చూపారు. మిషన్ భగీరథతో ఉచితంగా ఇంటింటికి రక్షిత తాగునీటికి, ఇతర పథకాలకు సమయుగ్ర కుటుంబ సర్వే ఫలితాలను అమలు చేశారు. అదే సర్వే ఫలితంగా ఆసరా పెన్షన్లు, రైతుబీమా పథకాల్లో లబ్ధిదారుల సంఖ్య దాదాపు 20 శాతం పెరిగింది. ఇప్పుడున్న పరిస్థితులను కాకుండా భవిష్యత్ తరాల కోసం, సామాజిక భద్రత కోసం తాపత్రయ పడుతున్న ప్రజాకాంక్షను గుర్తించి ఆ దిశగా అధికార యంత్రాంగాన్ని సమాయత్తం చేశారు. మొదటిసారి అధికారంలో ఉన్న ఐదేళ్లలో ప్రతిష్టాత్మక మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి సురక్షిత మంచినీటిని అందించే కార్యక్రమం దాదాపు 70 శాతం పూర్తయితే, రెండోసారి అధికారంలోకి వచ్చాక కేవలం ఏడాది కాలంలోనే 100 శాతం లక్ష్యాన్ని చేరుకున్నారు. ఇవన్నీ సరిహద్దు రాష్ట్రాల ప్రజలకు దిక్సూచీగా మారాయి.

**సామాజిక భద్రతకు పెద్ద పీట**

పెన్షన్ల మొత్తాన్ని రెట్టింపు చేసి అణగారిన వర్గాల ఆదరాభిమానాలను సీఎం కేసీఆర్ ఈ తొమ్మిదేళ్లలో చూరగొన్నారు. వృద్ధాప్య పెన్షన్ మొత్తాన్ని రూ.1000 నుంచి రూ.2016కు పెంచారు. వికలాంగులకు దేశ చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా ప్రతినెలా రూ.3 వేల పెన్షన్ అందిస్తూ దారిద్ర్య రేఖకు దిగువనున్న లక్షలాది కుటుంబాలకు ఆసరాగా నిలిచారు. ఇదే తరహా పేదరికంతో మగ్గుతున్న అనేక రాష్ట్రాలకు ఈ పథకం ఆదర్శంగా మారింది. ఇప్పటి వరకు దాదాపు 16 రాష్ట్రాలు సామాజిక భద్రత పెన్షన్లపై ప్రత్యేక బృందాలతో అధ్యయనం చేయించాయి. వితంతువులు, గీత కార్మికులు, నేత కార్మికులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, బోదకాలు వ్యాధిగ్రస్తులకు మొదటి విడత పాలనలో రూ.1000 చొప్పున పెన్షన్లు ఇస్తుండగా, రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మొత్తాన్ని రూ.2వేలకు పెంచారు. అలాగే వృద్ధ కళాకారులకు ఇస్తున్న పెన్షన్‌ను రూ.1,500 నుంచి రూ.3 వేలకు పెంచి తెలంగాణ ఉద్యమం నాటి వారి ఆకాంక్షను నెరవేర్చారు. ఇమామ్, మౌజన్‌లకు ప్రతినెలా ఇస్తున్న పారితోషకాన్ని రూ.1,500 నుంచి రూ.5వేలకు ఊహించని విధంగా పెంచారు.

**అగ్రవర్ణాల పేదలకూ కళ్యాణలక్ష్మి**

దళిత, గిరిజన మైనారిటీ, వెనకబడిన తరగతుల కుటుంబాలతో పాటు అగ్రవర్ణాల్లోని పేదలకు కూడా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను వర్తింపజేసి ఆ మొత్తాన్ని రూ.75వేల నుంచి రూ.లక్షా 16వేలకు పెంచి సీఎం కేసీఆర్ రికార్డు సృష్టించారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి ఆడపడుచు ఈ పథకానికి అర్హత పొందినట్లేనని ప్రకటిస్తూ నిబంధనలను సరళతరం చేశారు. మొత్తం ఇప్పటి వరకు 50 లక్షల తెలంగాణ ఆడపడుచులకు ప్రభుత్వ ఖర్చులతో పెళ్ళిళ్ళు నిర్వహించి దేశానికే ఆదర్శమైన పాలనను ఆవిష్కరించారు.

**సాంకేతిక వ్యవస్థతో అక్రమాలకు అడ్డుకట్ట**

రైతుబంధు, పెన్షన్ పథకాల తర్వాత రాష్ట్రంలో అత్యధిక కుటుంబాలకు లబ్ధి చేకూరుస్తున్న పథకం ఇంటింటికీ రేషన్‌కు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని జత చేశారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో ఉన్న లబ్ధిదారులు ఎక్కడైనా రేషన్ పొందేవిధంగా వెసులుబాటు కల్పిస్తూ ఈ-పాస్ విధానాన్ని అమలు చేస్తున్నారు. మొత్తం 86 లక్షల కుటుంబాలకు దాదాపు 17వేలు దాటిన చౌక ధరల దుకాణాల ద్వారా సరుకులను సరసమైన ధరలకు సరఫరా చేస్తున్నారు. దీనిద్వారా దారిద్ర్య రేఖకు దిగువనున్న పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించినట్లయింది. ప్రతి వ్యక్తికి ఆరు కిలోల చొప్పున ధర రూపాయికే కిలో బియ్యాన్ని అందిస్తూ సీఎం కేసీఆర్ పేదల ప్రభుత్వంగా పేరు తెచ్చుకున్నారు.

## తెలంగాణతో ఈ లింక్ ఏంటి?

(మొదటి పేజీ తరువాయి)

ఏ పార్టీకి ప్రతికూలం? అనే చర్చలో అర్థంలేదని, హేతుబద్ధత కొరవడిందనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. కర్ణాటకలో బీజేపీ అధికార పార్టీగా.. కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఎన్నికల బరిలో తలపడ్డాయని గుర్తుచేసుకోవాలంటున్నారు. అక్కడ పార్టీలను ఇక్కడ పరిస్థితులతో ముడిపెట్టడం అర్థవంతంగా లేదని రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీలు విపక్ష పార్టీలుగా ఉన్నాయని, బీఆర్ఎస్ అధికార పార్టీ అనే విషయాన్ని మరచిపోకూడదంటున్నారు. కర్ణాటకలో జేడీఎస్ ప్రభావవంతమైన పార్టీగా ఉన్నప్పటికీ ఇక్కడ బీఆర్ఎస్‌తో సరిపోల్చలేమంటున్నారు. ఇక బీజేపీ తెలంగాణలో పుంజుకుంటున్న మాట వాస్తవమే గానీ అధికారాన్ని ఏర్పాటు చేసే పరిస్థితి చేరుకుందని చెప్పలేమంటున్నారు. నిజానికి ఈసారి ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ సీట్లు గెలుచుకొని ప్రధాన ప్రతిపక్షంగా ఎదగడమే బీజేపీ లక్ష్యమని టాక్ వినిపిస్తోంది. అయితే కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే మాత్రం ఇక్కడి కాంగ్రెస్ శ్రేణులకు స్థైర్యం వస్తుందని, ఎన్నికల బరిలో ఉత్సాహంగా పోరాడేందుకు పనికొస్తుందని విశ్లేషణలు ఉన్నాయి. ఏదేమైనప్పటికీ కర్ణాటక ఎన్నికల ఫలితం కోసం తెలంగాణ ప్రధాన రాజకీయ పక్షాలు ఎదురుచూస్తున్నాయడంలో సందేహం లేదు. మరి శనివారం ఫలితం వచ్చాక పార్టీలు ఏవిధంగా వర్ణిస్తాయో వేచిచూడాలి.

# శరవేగంగా సాగుతున్న నెల్లూరు రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు

### స్టేషన్ భవనం యొక్క తూర్పు మరియు పడమర వైపుల పునాది మరియు కాంక్రీట్ పనులు పూర్తి

### అన్ని ప్లాట్‌ఫారమ్‌లలో ఎయిర్ కాంకోర్స్ మరియు సి ఓ పి నిర్మాణ పనులల్లో వేగంగా పురోగతి







నెల్లూరు: దక్షిణ మధ్య రైల్వే ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రైల్వే స్టేషన్ల యొక్క మేజర్ అప్‌గ్రేడేషన్" క్రింద సుందరమైన ఫీచర్లతో ప్రపంచ స్థాయి సౌకర్యాలను కల్పించేందుకు గాను నెల్లూరు స్టేషన్ పునరాభివృద్ధి అనే ప్రాజెక్ట్‌ను చేపట్టింది. ఈ స్టేషన్ గ్రాండ్ ట్రంక్ మార్గంలో ఉంది మరియు ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ముఖ్యమైన స్టేషన్లలో ఒకటి. స్టేషన్ పునరాభివృద్ధి పనులు ఈ పి సి విధానంలో మెస్సర్స్ ఎస్ సి ఎల్ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్, హైదరాబాద్ సంస్థకు అప్పగించింది . ఈ పనులను మే, 2024 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కాంట్రాక్టు ఇచ్చిన నాటి నుంచి స్టేషన్ పునరద్ధరణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ప్రాథమికంగా సైట్ కార్యాలయాలు, కాంక్రీట్ టెస్టింగ్ ల్యాబ్, మెటీరియల్ పేర్చేందుకు స్టోరేజీ షెడ్‌ల ఏర్పాటు ఇప్పటికే పూర్తయ్యాయి . కొత్త స్టేషన్ బిల్డింగ్ డిజైన్‌ను ఐఐటీ-మద్రాస్ ధ్రువీకరించారు . రైల్వే కోర్టు, జీఆర్పీ కార్యాలయాలకు తాత్కాలిక షెడ్లు నిర్మించి సంబంధిత శాఖలకు అప్పగించారు. కొత్త రీడెవలప్ చేయబడిన స్టేషన్ భవనం అన్ని ప్లాట్‌ఫారమ్‌లలో కవర్ ఓవర్ ప్లాట్‌ఫారమ్‌లను (సి ఓ పి ) కల్గి ఉంటుంది. ఇందుకు సంబంధించి పీఎఫ్ నంబర్ 1 నుంచి 4 వరకు 44 నంబర్ల సీఓపీ పీడీల నిర్మాణం పూర్తికాగా, మరో 16 నంబర్ల పనులు పురోగతిలో ఉంది. అదే విధంగా 1 నుండి 4 ప్లాట్‌ఫారమ్‌లలో 29 సంఖ్యల సి ఓ పి స్టాంచ్‌లు కూడా పూర్తయ్యాయి. పునరాభివృద్ధి చేయబడిన స్టేషన్ లో నీటి అవసరాలను తీర్చడానికి, 6 లక్షల లీటర్ల నీటి సామర్థ్యంతో ఒక గ్రౌండ్ లెవల్ రిజర్వాయర్ ను నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించారు .దీని నిర్మాణం కోసం త్రవ్వకం పని మరియు పునాదుల పనులు పూర్తయింది. భవిష్యత్ ప్రయాణీకుల అవసరాలను తీర్చడానికి, తూర్పు మరియు పడమర రెండు వైపులా ఉన్న భవనాలకు అదనపు మార్పులు చేయబడుతున్నాయి. దీనికి సంబంధించి, తూర్పు వైపు స్టేషన్ భవనం మరియు పశ్చిమ వైపు భవనం యొక్క పునాదుల కోసం తవ్వకం పనులు పూర్తయ్యాయి. పునరాభివృద్ధి స్టేషన్‌లో అన్ని ప్లాట్‌ఫారమ్‌లను కలుపుతూ విశాలమైన ఎయిర్‌కోర్స్ ఉంటుంది. దీని నిర్మించడం కోసం, ప్లాట్ ఫారం-4 మరియు ప్లాట్ ఫారం-1 రెండింటిలో అంటే తూర్పు మరియు పడమర వైపులా ఎయిర్ కాన్కోర్స్ కోసం పునాదుల తవ్వకం పూర్తయింది. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ ...నెల్లూరు స్టేషన్‌లో ప్రారంభమైన అప్‌గ్రేడేషన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తవుతున్నాయని తెలిపారు. అప్‌గ్రేడేషన్ పనులు రైలు వినియోగదారులకు అంతరాయం లేని అనుభవాన్ని అందించడానికి అలాగే ఆధునిక సౌకర్యాలతో స్టేషన్‌కు సౌందర్య రూపాన్ని ఇస్తాయని ఆయన పేర్కొన్నారు.

## స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, మే11, ప్రజాపాలన : ఓటరు జాబితా రూపొందించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్. (రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్తో తో కలిసి మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు దాసరి వేణు, శ్యామలాదేవి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన ఓటర్ల నమోదు, ఓటరు జాబితాలో సవరణలు, తొలగింపులలో పొరపాట్లు లేకుండా పూర్తి వివరాలతో జాబితా రూపొందించాలని తెలిపారు. నూతన ఓటరు నమోదుకు గతంలో ప్రామాణికంగా ఉన్న జనవరి 1వ తేదీన మార్పు చేస్తూ జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 తేదీలను ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 2022 జనవరి 5 నుండి 2023 జనవరి 5వ తేదీ జరిగిన నూతన ఓటర్ల నమోదులో భాగంగా జిల్లాలో 15 వేల 459 మంది తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారని, మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో 5 వేల 370 మంది, చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో 5 వేల 565 మంది, బెల్లంపల్లి నియోజకవర్గంలో 3 వేల 524 మంది ఉన్నారని తెలిపారు. ఓటరు జాబితాలో నమోదు అయి ఉండి పేరు, చిరునామా మార్పుల కొరకు అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. జాబితాలో వివరాల తొలగింపు కొరకు అందిన దరఖాస్తులకు సంబంధించి భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నోటీసు జారీ చేసి తొలగింపు చేయాలని, ఈ క్రమంలో జిల్లాలో 17 వేల 517 మంది వివరాలు తొలగించడం జరిగిందని తెలిపారు. ఓటర్ల తొలగింపు కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా అధికారులు జాగ్రత్త వహించాలని, తొలగింపు వివరాలను మరొకసారి పరిశీలించుకోవాలని తెలిపారు. జనవరి 5వ తేదీ తుది ఓటర్ల జాబితాను ప్రకటించిన తరువాత మరో 10 వేల దరఖాస్తులు పరిశీలించవలసి ఉందని, త్వరలోనే పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఈ.ఆర్.ఓ. నెట్ లో వచ్చిన దరఖాస్తుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం పరిష్కరించడం జరుగుతుందని, ఈ ప్రక్రియలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమావేశం ప్రతి వారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్థాయిలో నిర్వహిస్తూ పార్టీల ప్రతినిధులకు ఫారం-9, 10, 11 లను అందజేయడం జరుగుతుందని, అభ్యంతరాలు, ఆక్షేపణలను సూచించాలని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ.వి.ఎం., వి.వి. పాట్లు, కంట్రోల్ యూనిట్ల పరిశీలనలో భాగంగా జూన్ 1వ తేదీ నుండి మొదటి స్థాయి పరిశీలన ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈ.వి.ఎం. గోదాములో భద్రపరిచిన ఈ.వి, ఎం.లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి. పాట్లను ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరీక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయి స్వర్ణ పథకం, సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థి: ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్



ఆసిఫాబాద్ జిల్లా మే11 (ప్రజాపాలన,ప్రతినిది) : జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థి రేఖల తనిస్క్, అంతర్జాతీయ స్థాయి సాఫ్ట్ బేస్ బాల్ పోటీలో జాతీయ జట్టుకు ప్రతినిధ్యం వహించి స్వర్ణ పథకం సాధించినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. ఈ సందర్భంగా భూటాన్ లో జరుగుతున్న సౌత్ ఏసియా సాఫ్ట్ బెస్ బాల్ ఛాంపియన్షిప్ (అండర్ 17) పోటీలలో బుధవారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్లో భారత జట్టు బంగ్లాదేశ్ జట్టుపై విజయం సాధించి బంగారు పతకం కైవసం చేసుకుందని తెలిపారు. తనిష్క్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి స్వర్ణ పథకంతో పాటు బెస్ట్ క్యాచర్ బెస్ట్ క్యాచర్ అవార్డు సొంతం చేసుకున్నట్లు తెలిపారు. విద్యార్థి రేఖల తనిష్క్ స్వగ్రామం తుంపెల్లి, తండ్రి తిరుపతి,(ఆటో డ్రైవర్) తల్లి సునీత గృహిణి, తనిష్క్ మోడల్ స్కూల్లో 6వ తరగతి నుండిచదువుతున్నట్టు తెలిపారు.మోడల్ స్కూల్ నుండి అంతర్జాతీయ స్థాయిలో రాణించి స్వర్ణ పథకం సాధించి, పాఠశాలకు, జిల్లాకు గుర్తింపు తీసుకురావడం గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా తనిష్క్ ను ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్,వ్యాయామ ఉపాధ్యాయుడు తిరుపతి, పాఠశాల యాజమాన్యం, కమిటీ చైర్మన్ ప్రేమ్ కుమార్, పలువురు అభినందించారు.

## "మన ఊరు మన బడి" అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు**





ఆసిఫాబాద్ జిల్లా మే10 (ప్రజాపాలన, ప్రతినిధి) : విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "మన ఊరు మన బడి" కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మొదటి విడతలు ఎంపికైన పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, పంచాయితీ రాజ్, టి.డబ్ల్యూ. ఆర్. డబ్ల్యుఎస్.,చిన్న నీటిపారుదల శాఖల ఇంజనీరింగ్ అధికారులతో "మన ఊరు మన బడి" పనులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "మన ఊరు మన బడి" కార్యక్రమంలో జిల్లాలో మొదటి విడతలో ఎంపికైన పాఠశాలలలో చేపట్టిన పనులను వేగవంతం చేసి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. త్రాగునీరు, అదనపు తరగతి గదులు, మూత్రశాలలు ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ఇంజనీర్లు, అధికారులు ఎం బి రికార్డుల నిర్వహణలో పకడ్బందీగా వ్యవహరించాలని, మండల విద్యాధికారులు పురోగతి పనుల సంబంధిత నివేదికను రూపొందించాలని తెలిపారు. మండల విద్యాధికారులు తమ పరిధిలో ప్రతిరోజు 3 పాఠశాలలను సందర్శించి పనుల పురోగతి పై ఫోటోలను వాట్సప్ లో పంపించాలన్నారు. సమావేశానికి వచ్చేటప్పుడు పూర్తిస్థాయి నివేదికలతో హాజరుకావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త వారికి టిక్కెట్లు ఇస్తే మరి మాకు..?

## బిజెపిలో సీనియర్ల కలవరం

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీలో చేరాలని ఆ పార్టీ నేతలకు ఆహ్వానాలు పంపిస్తోంది. ఇందుకు ప్రత్యేకంగా సీనియర్ రాజకీయ నేత, మాజీ మంత్రి, ఎమ్మెల్యేల ఈటల రాజేందర్ నేతృత్వంలో ప్రత్యేకంగా చేరికల కమిటీని ఏర్పాటు చేసింది. కాషాయ పార్టీలోకి చేరికలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కమిటీ ముమ్మర ప్రయత్నాలను చేస్తోంది. ఇటీవలే మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణరావును కలిసి బీజేపీలో చేరాలని ఆహ్వానించింది. అదే సమయంలో ఆయా నియోజకవర్గాల్లో ప్రభావం చూపే దాదాపు 22 మంది వరకు ఉన్న ఇతర పార్టీలకు చెందిన నేతలు త్వరలోనే బీజేపీలో చేర్చుకునేందుకు కమిటీ వ్యూహాత్మకంగా ముందుకు కదులు తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎప్పటి నుంచో బీజేపీ పార్టీని నమ్ముకుని ఉన్న నేతలు తమ రాజకీయ భవిష్యత్‌పై బెంగపెట్టుకున్నారు. ఈసారి టికెట్ వస్తుందో రాదోనన్న బెంగ చాలా మందిని వెంటాడుతోంది.రాష్ట్ర రాజకీయాల్లో బీజేపార్టీ ఉన్నా ఇన్ని రోజులూ నామమాత్రపు ప్రభావానికే పరిమితమైంది. అయితే 2018 ఎన్నికల తర్వాత బీజేపీ పార్టీ రాష్ట్రంలో పుంజుకోవడం ప్రారంభమైంది. పార్టీకి క్షేత్రస్తాయిలో అంతో ఇంతో ఫాలోయింగ్ పెరుగుతోంది. దీనికితోడు 2018 అసెంబ్లి ఎన్నికల తర్వాత జరిగిన దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్ని కల్లో గెలుపుతోపాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ 47 డివి జన్లలో బీజేపీ కార్పోరేటర్లు గెలిచారు. మునుగోడు ఉప ఎన్ని కలోనూ రెండోస్థానంలో బీజేపీ అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి నిలి చారు. ఇటీవల జరిగిన హైదరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. దీంతో బీఆర్ఎస్‌ను ఎదుర్కోవడంలో కాంగ్రెస్ కంటే బీజేపీనే మెరుగన్న స్థితికి పార్టీ చేరిందని, ఈ పరిస్థితుల్లో ఆయా నియోజకవర్గాల నుంచి టికెట్ ఆశిస్తున్న బీజేపీ నేతల సంఖ్య కూడా పెరుగుతోందని ఆ పార్టీ ముఖ్యనేతలు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్‌చుగ్ నేతలతో సమావేశమై టికెట్ ఆశిస్తున్న బీజేపీ నేతల లిస్టును రెడీ చేయగా దాదాపు 30 స్థానాల్లో కనీసం అయిదు గురు నేతలు పోటీ పడుతున్నట్లు తేలినట్లు తెలుస్తోంది. ఒక్క ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచే దాదాపు 22 మంది నేతలు టికెట్ ఆశిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో టికెట్ ఇస్తామన్న హామీతోనే ఇతర పార్టీల నుంచి బీజేపీలోకి చేరికలను ప్రోత్సహిస్తుండడంతో బీజేపీ నేతలను ఆందోళనకు గురిచేస్తోంది. ఎవరికి వారే తమకు టికెట్ ఇవ్వాలని, తమ నియోజకవర్గాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలను ప్రోత్సహించొద్దని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌తోపాటు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిని కలిసి వినతులు అందిస్తున్నట్లు సమాచారం.

## స్వతంత్ర సంఘం నుండి సిఐటియులో చేరిక




మంచిర్యాల టౌన్, మే 11, ప్రజాపాలన : తాండూర్ మండలంలోని ఐకేపీ వీవోఏల సమ్మె శిభీరాన్ని వీవోఏ సి ఐ టి యు జిల్లా గౌరవ అధ్యక్షులు దుంపల రంజిత్ కుమార్ సందర్శించి గురువారం సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఐకేపీ వీవోఏలు చాలి చాలని వేతనాలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అనంతరం అలీమ్ ఐకేపీ వీవోఏ మండల అధ్యక్షులు మాట్లాడుతూ మేము ఇన్ని రోజులు స్వతంత్ర సంఘంలో ఉన్నాము కానీ మా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సి ఐ టి యు సంఘంలోకి వెళ్లడం జరిగిందని సి ఐ టి యు ద్వారానే మా కార్యక్రమాలు కొనసాగిస్తాం అని అన్నారు. సమస్యలు పరిష్కారం కానీ యెడల భవిష్యత్తులో సమ్మెను ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దాగం రాజారాం సి ఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి ఐకేపీ వీవోఏలు మండల కమిటీ సభ్యులు రజిత తిరుపతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14వ తేదీన ఆత్కూరు ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద హనుమాన్ జయంతి వేడుకలు



మధిర మే 11 ప్రజా పాలన ప్రతినిధి: ఈనెల 14వ తేదీన ఆదివారం ఆత్కూరు ఆంజనేయస్వామి దేవాలయం వద్ద హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని 11 గంటల నుంచి ఈ దేవాలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## మహిళా పోలీస్ స్టేషన్ సిఐ ప్రమీలకు ఉత్కృష్ట సేవా పథకం: జిల్లా ఎస్పి కోటిరెడ్డి



వికారాబాద్ బ్యూరో 11 మే ప్రజాపాలన : మహిళా పోలీస్ స్టేషన్ సిఐ ప్రమీలకు అతి ఉత్కృష్ట సేవా పథకం రావడం సంతోషకరం అని జిల్లా ఎస్పి ఎన్. కోటి రెడ్డి అన్నారు. ఉత్కృష్ట సేవా పథకాన్ని సిఐ ప్రమీలకు హెూంశాఖ మంత్రి మహమూద్ అలీ అందజేశారని స్పష్టం చేశారు. సిఐ ప్రమీలకు జిల్లా ఎస్పి ప్రత్యేకంగా అభివందనాలు తెలిపి సన్మానించారు. జిల్లాలోని మహిళా అధికారులు అందరు సిఐ ప్రమీలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కష్టపడి పని చేసే అధికారులకు, సిబ్బందికి ఎల్లపుడూ గుర్తింపు లబిస్తుంది అని జిల్లా ఎస్పి తెలిపినారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉమెన్ పోలీస్ స్టేషన్ వర్టికల్ లో గత సంవత్సరం నుండి ఉమెన్ పోలీస్ స్టేషన్ మొదటి స్థానం లో రావడం జరుగుతుంది. ఉమెన్ పోలీస్ స్టేషన్ వర్టికల్ లో కూడా ఇన్స్పెక్టర్ ప్రమీల ఉత్తమ ప్రతిభ కనబర్చడం జరిగింది అని ఎస్పి తెలిపినారు.

## మండల స్థాయి క్రీడలను విజయవంతం చేయాలి :ఎంపీపీ లలిత



మధిర మే 11 ప్రజా పాలన ప్రతినిధి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లలిత అధ్యక్షతన సీఎం కప్పు 2023 కు సంబంధించి సన్నాహక సమావేశం ఏర్పాటు చేయనది. మండల స్థాయి క్రీడలు (కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్ బాల్ మరియు అథ్లెటిక్స్ ) ను ది 15-05-2023 న స్థానిక టి వి ఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల లోని క్రీడాప్రాంగణం నందు నిర్వహించాలని నిర్ణయించడమైనది. పై తెలిపిన క్రీడలలో 15 నుండి 36 సం॥ల వయస్సు కలిగిన ఎవరైనా పాల్గొనే అవకాశం. ప్రభుత్వం కల్పించనుంది . కావున మండలంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు టీమ్ లను (క్రీడా జట్లను ) తయారు చేసుకొని మండల విద్యాశాఖాధికారి కార్యాలయము నందు ది 13-05-2023 లోగా తమ టీమ్ లను నమోదు చేసుకొనగలరు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిలార్ సాహెబ్ మాట్లాడుతూ కే మండల స్థాయి క్రీడలకు విచ్చేయుచున్న క్రీడాకారులకు మరియు పిడి, పిటి లకు తగిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని మరియు మండల స్థాయి క్రీడలను విజయవంతం చేయుటకు మండలం లోని గ్రామపంచాయతి గౌరవ సర్పంచులు, మున్సిపల్ చైర్ పర్సన్ లు, కౌన్సెలర్లు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

# యువ సంఘర్షణ సభ విజయవంతం

## హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ అధ్భుతం



ఎర్రుపాలెం మే 11 ప్రజా పాలన ప్రతినిధి:తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి ఏం చేస్తుందో హైదరాబాద్ సరూర్‌నగర్‌లో యువ సంఘర్షణ సభలో లిహైదరాబాద్ యూత్ డిక్లరేషన్‌లి ద్వారా పీసీసీ చీఫ్ లిరేవంత్ రెడ్డిలి మరియు శాసనసభాపక్ష నేత లిమల్లు భట్టి విక్రమార్కలి స్పష్టం చేసారని తెలిపారు. ప్రియాంక గాంధీ ముఖ్య అతిధిగా పాల్గొన్న నిరుద్యోగ యువ సంఘర్షణ సభలో మహిళా, యువత కోసం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అందించే ప్రత్యేక పథకాలను ప్రకటించారన్నారు. 18 సంవత్సరాలుపై బడి, చదువుకునే ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్లు, యువకులకు ఉద్యోగం వచ్చే వరకు.. ఉపాధి కల్పించే వరకు ప్రతి నెలా 4 వేల రూపాయలు అందిస్తున్నట్లు ప్రకటించారన్నారు. తెలంగాణలో యువత ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావించిన రేవంత్ రెడ్డి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే యువత కోసం అమలు చేయబోయే పథకాలను డిక్లరేషన్ రూపంలో ప్రకటించారు.

**కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్‌లోని ముఖ్యాంశాలు**

ఉద్యమ అమరవీరుల కుటుంబాలకు ప్రతి నెలా రూ.25 వేల పెన్షన్,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే 2 లక్షల ఉద్యోగాల భర్తీ,ప్రతి నిరుద్యోగికి నెలకు 4 వేల రూపాయల భృతి,ప్రభుత్వం నుంచి రాయితీలు పొందిన ప్రైవేట్ కంపెనీల్లో స్థానికులకే 75 శాతం ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగ యువతకు 10 లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణం అందజేత,తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్,ప్రతి ఏటా సెప్టెంబర్ 17వ తేదీన ఉద్యోగ నియామక పత్రాలు అందజేత,అమరవీరులు, ఉద్యమకారులకు గుర్తింపు కార్డులులి అందజేస్తాం అన్నారు ఈ సభకు ఎర్రుపాలెం మండలం నుంచి పాల్గొన్న ప్రతి ఒక్క కార్యకర్తకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి సి సి సభ్యులు శీలం ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి , ఎర్రుపాలెం పి ఏ సి ఎస్ ఉపాధ్యక్షులు కడియం శ్రీనివాసరావు,అనుమోలు వెంకట కృష్ణారావు, నాయకులు కంచర్ల వెంకట నరసయ్యలి, గూడేటి బాబురావు, నగుర్తి వెంకట నారాయణ, బాణవతు శ్రీను, దేవరకొండ అనిల్ కుమార్, తిప్పాబత్తిన వేరీ చిన్నయ్య, దేవరకొండ ఏడుకొండలు, నూరంశెట్టి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాల ప్రతిష్ట కోరం కనకయ్య, మల్లిబాబు యాదవ్..



తల్లాడ (కామేపల్లి), మే 11 (ప్రజాపాలన న్యూస్): కామేపల్లి మండలం, బాసిత్ నగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ.సీతారామ చంద్ర స్వామి ఆలయ ప్రారంబోస్థవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ . కోరం కనకయ్య. మల్లిబాబు యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన గ్రామ దేవతలైన ముత్యాలమ్మ,బొడ్రాయి లను దర్శించుకుని ముత్యాలమ్మ ఆలయం వద్ద గ్రిల్స్ ఏర్పాటు గురించి జెడ్పీ ఛైర్మెన్ గారితో గ్రామ పెద్దలు ప్రస్తావించగా సానుకూలంగా స్పందించి గ్రిల్స్ ఏర్పాటు భాధ్యత తనదేనని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారివెంట,స్థానిక సర్పంచ్ బాలు,ఎంపీపీ రాందాస్,మాజీ సర్పంచ్ అరెం రవి,నాయకులు ఫతే మహ్మద్, భద్రు, రాంమ్మూర్తి పాల్గొన్నారు.

## తల్లాడ బస్టాండ్ కు మరమ్మతులు చేయాలి..




తల్లాడ, మే 11 (ప్రజా పాలన న్యూస్):కొద్దిపాటి వర్షానికే తల్లాడ బస్టాండ్ చెరువును తలపిస్తుంది. బస్టాండు ఆవరణలో పెద్దపెద్ద గుంతలు పడి నిల్వ ఉంటున్నాయి. రోహిణి కార్తె మండుటెండల్లో కూడా బస్టాండ్ ప్రాంగణంలో నీరు నిల్వ ఉంటుందంటే ఏ మేరకు గుంతలు పడ్డాయో అర్థం చేసుకోవాలి. గురువారం సాయంత్రం వచ్చిన చిన్న వర్షానికే ఆవరణలో నీరు నిలిచిపోయి బస్టాండ్ లోపల ఉన్న ప్రయాణికుల దగ్గరకు వెళ్లాయి. దీంతో ప్రయాణికులు అనేక అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా వాహనాలు కూడా పాడైపోతున్నాయి. ఈ బస్టాండ్ కు మరమ్మతులు చేయాలని ఇటీవల కొన్ని పార్టీల నాయకులు నిరసన వ్యక్తం చేసినప్పటికీ ఆర్టీసీ అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. భద్రాచలం, రాజమండ్రి, హైదరాబాద్ వంటి పెద్ద పెద్ద పట్టణాలకు వెళ్లేందుకు తల్లాడ ప్రధాన కూడలిగా ఉంది. అయినా కూడా ఆర్టీసీ అధికారులు ఈ బస్టాండ్ ఆవరణలో ఎటువంటి మరమ్మతులు చేయడం లేదు. ఇప్పటికైనా ఈ విషయాన్ని గుర్తించి మరమ్మతులు చేయాలని, లేని పక్షంలో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తామని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవాలు



మేడిపల్లి, మే11 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉప్పల్లోని చిలకానగర్ గుట్ట పైన నెలకొన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవాలు శుక్రవారం నుండి ఆదివారం వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త, జీఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ గుడి మధుసూధన్ రెడ్డి తెలియజేశారు. శుక్రవారము రోజున గణపతి ఆరాధన హనుమాన్ భజన,శనివారము రోజున గణపతి పూజ, పుణ్యావాహనం,అఖండ దీపారాధన,గోపూజ స్థాపితదేవత శతకటాభిషేకం మన్యసూక్తాభిషేకం గణపతి హెూమం, నవగ్రహ వాస్తు మండల హవనం మన్య సూక్త హవనం మంగళ హారతి, మంత్రపుష్ప తీర్ధ ప్రసాద వితరణ, సాయంత్రం విజయోత్సవ వ్యాఖ్యానం,ఆదివారము రోజున అభిషేకం అలంకరణ మంగళహారతి, తీర్ధ ప్రసాద వితరణ, హనుమాన్ జయంతి మహా ఉత్సవము కావున భక్తులు, గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ పాల్గొని ఆంజనేయ స్వామి వారి దర్శనం చేసుకుని భగవంతుని అనుగ్రహం పొందవలసిందిగా మధుసూదన్ రెడ్డి కోరారు.

## నూతన పంచలోహ మూర్తులకు ప్రత్యేక పూజలు




శంకరపట్నం మే 11 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలంలో ధర్మారం, కన్నాపూర్ గ్రామాలలో శ్రీ వాలి సుగ్రీవ ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం జరిగిన ఉత్సవాల్లో భాగంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి నూతన పంచలోహ మూర్తులకు జలాధివాసము, క్షీరాధివాసం, పంచామృత అదివాసం, పల పుష్పాదివాసం, దాన్యధివానము, శయ్యాధివానం, అదివాన హవనము నిర్వహించారు. పురోహితులు కలకుంట్ల మధుసూదనాచార్యులు మురళీధరచార్యులు శ్రీ సంతోషిమాత మకర తోరణమనకు పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదము అన్నదానం కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో కన్నాపూర్, ధర్మారం చుట్టుపక్కల గ్రామ భక్తులు శ్రీ హనుమాన్ దీక్ష సేవాసమితి స్వాములు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం వితరణ



శంకరపట్నం మే 11 ప్రజాపాలన రిపోర్టర్: మానకొండూరు నియోజకవర్గం లోని శంకరపట్నం మండలం అంబాలాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గాజుల లక్ష్మి-మల్లయ్య కూతురు అనూష,వినయ్ కుమార్ ల వివాహము కోసం ఒక క్వింటాల్ బియ్యంను గురువారం బిజెపి మానకొండూర్ నియోజకవర్గం ఇంచార్జ్ గడ్డం నాగరాజు అందజేశారు. నిరుపేద కుటుంబాలకు చెందిన వాళ్లకు సహాయము అందించడంలో ఆపదలో ఉన్నవారికి ఆదుకునే నాయకుడు అందరికన్నా ముందు నేనున్నానని భరోసా ఇచ్చిన నాయకుడు గడ్డం నాగరాజుకు మల్లయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి దాసరపు నరేందర్, మండల యువమోర్చా అధ్యక్షులు బొడిగె నరేష్, పెద్దాపురం వీరస్వామి, రావణవేణి కుమార్, రమేష్, రాజమల్లు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**శుక్రవారం 12, మే 2023**

## ఫ్రెంచ్ కార్మికుల వీరోచిత పోరాటం

ఫ్రాన్స్‌లో మాక్రాన్ సర్కార్‌కు వ్యతిరేకంగా మూడున్నర నెలలుగా ఫ్రెంచ్ కార్మిక వర్గం నిరవధిక పోరాటం సాగిస్తోంది. ఇప్పటికి ఓ డజన్ సార్లు దేశవ్యాప్త ఆందోళనలు జరిగాయి. మేడే రోజు ఉధత రూపం దాల్చింది. వందల మంది ఉద్యమ కారులను అదుపులోకి తీసుకున్నారు. ఐనా ఫ్రెంచ్ కార్మిక వర్గం తన ఆందోళనలను ఆపడానికి సిద్ధంగా లేదు. ఏకపక్షంగా అమలు చేయబూనుకున్న పింఛను సంస్కరణలను 83% శాతానికిపైగా ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. ఈ సంస్కరణలు అమల్లోకి వస్తే... పదవీ విరమణ అనంతరం ఓ కార్మికుడు పూర్తి పెన్షన్ పొందాలంటే 43 ఏళ్ల పాటు పని చేయడంతో బాటు ,సదరు యాజమాన్యం నగదు చెల్లింపులు చేయాల్సి వుంటుంది. 62 ఏళ్లు ఉన్న కార్మికులు మరో రెండేళ్ల పాటు పదవి విరమణ కోసం వేచి చూడాల్సివుంది. అప్రతిష్టాకరమైన ఈ సంస్కరణలను వెనక్కి తీసుకోకుంటే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని ఉద్యోగ సంఘాలు హెచ్చరించాయి. జనవరి 31 నాడు 12 లక్షల మంది రోడ్ల మీద కొచ్చి నిరసనల్లో పాల్గొన్నారు. ప్రభుత్వం నిర్బంధాన్ని ఎంతగా ప్రయోగించినా లెక్క చేయకుండా జనం పెద్దయెత్తున కదులుతున్నారు. దీంతో కొన్ని చోట్ల ప్రదర్శకులకు, పోలీసులకు మధ్య హింసాత్మక ఘర్షణలు చెలరేగాయి. లోయిరే రీజియన్‌లోని మోంటార్గిస్‌లో వేలాది మంది వీధుల్లోకి వచ్చి తమ నిరసనను తెలియజేశారు. పారిశుధ్య కార్మికులు కూడా సమ్మెలోకి దిగడంతో పారిస్ వీధుల్లో టన్నుల కొద్దీ చెత్త పేరుకుపోయింది. రైల్వే ట్రాకులన్నీ ఆందోళన జరుపుతున్న కార్మికులతో కిక్కిరిసిపోయాయి. దేశవ్యాప్తంగా రిఫైనరీల్లో సమ్మెలు జరుగుతున్నాయి. రవాణా కార్మికులు, ఉపాధ్యాయులు కూడా సమ్మె చేశారు. పలు యూనియన్లు, వామపక్ష సంస్థల ఆధ్వర్యంలో రవాణా, విద్య, ఇంధన రంగాలకు చెందిన కార్మికులు ఫ్రాన్స్‌లోని ప్రధాన నగరాల్లో భారీ ప్రదర్శనలు చేపట్టారు. తమకు గుర్తున్నంతవరకు ఇవి అతిపెద్ద నిరసన ప్రదర్శనలని ఫ్రెంచ్ విశ్లేషకులు చెప్తున్నారు. ఆర్థిక సంక్షోభం ఇప్పుడు దేశంలో ఏ మాత్రమూ లేదని మాక్రాన్ ప్రభుత్వం బుకాయింపులకు దిగుతోందని ఫ్రెంచ్ కార్మిక సంఘాలు వాదిస్తున్నాయి.. 62 ఏళ్ల నుండి 64 ఏళ్లకు రిటైర్మెంట్ వయో పరిమితిని పెంచడం వల్ల వచ్చే రెండేళ్ల వరకు కేవలం జీతాలిస్తే సరిపోతుంది. అందుకే ..ఈ ప్రతిపాదన అంటున్నాయి. అయితే రిటైర్మెంట్ వయసు పెంచడం ఒకటే కాదు, ,ఆ ముసుగులో కొత్త కార్మిక చట్టాలను తేవాలని ప్రతిపాదించడం కూడా కార్మికుల ఆందోళనలకు ముఖ్య కారణం. ప్రభుత్వ ప్రతిపాదనల ప్రకారం ఈ సెప్టెంబర్ 2023 నుండి 2030 వరకు ప్రతి సంవత్సరం రిటైర్మెంట్ వయస్సు మూడు నెలలు పెరుగుతుంది. అలాగే పూర్తి పెన్షన్ కావాలంటే 43 ఏళ్ల పాటు కార్మికులు పనిచేయాలి. శారీరకంగా లేదా మానసికంగా కష్టతరంగా భావించే ఉద్యోగాలలో ఉన్న కొంతమంది కార్మికులు చాలా మంది శ్రామిక జనాభా కంటే ముందుగానే పదవీ విరమణ చేసే హక్కును కలిగి ఉంటారు. కానీ ఇప్పుడది కష్టమవుతుంది.ఈ కొత్త ప్రతిపాదనలు తక్కువ జీతాలు ఆర్జించే కార్మికుల మీదా, మహిళల మీదా తీవ్రంగా పడుతుంది. ఇప్పుడిప్పుడే కొత్తగా ఉద్యోగాల్లో చేరిన వారికీ ఇది భారంగా మారుతుంది. అందుకే వారి నుంచి ప్రతిఘటన తీవ్రంగా ఉంది. అధ్యక్షుడు మాక్రాన్ కార్పొరేట్, వ్యాపార వర్గాలకు మేలు చేకూర్చే విధంగా కార్మిక చట్టాలను సవరించాలని చూస్తున్నాడని, ఇప్పటికే కార్పొరేట్ సంస్థల మీద పన్ను తగ్గింపు లాంటి చర్యలు తీసుకున్నాడని కార్మిక సంఘాలు చెపుతున్నాయి. ఇప్పుడు కొత్త చట్టానికి శ్రీకారం చుడితే అది కార్మికులకు అన్యాయం చేసినట్లే అవుతుంది. నిజానికి కొంత కాలం నుండి ఫ్రాన్స్‌లో కార్పొరేట్, భారీ పరిశ్రమల్లో, వ్యాపారాల్లో విదేశీ పెట్టుబడులు గణనీయంగా పెరిగాయి. గత ఏడాది ఫ్రాన్స్‌లో ఇంధన రంగంలో 19 బిలియన్ యూరోల లాభం వచ్చింది. 2022లో 40 లిస్టెడ్ కంపెనీలు 80 బిలియన్ యూరోలను షేర్ హోల్డర్లకు బోనస్, డివిడెండ్ల రూపంలో పంపిణీ చేశారు. ఇది గాక, ప్రతీ ఏడాది ఫ్రెంచ్ ప్రభుత్వం సుమారు 157 బిలియన్ యూరోలు కార్పొరేట్లకు ప్రోత్సాహకాలుగా అందిస్తున్నాయి. ఫ్రెంచ్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే....కార్పొరేట్ల అడ్డగోలు లాభాలపై పన్నులు విధించి, ఖజానా లోటు లేకుండా చేసుకోవాలి. కార్పొరేట్లకు అడ్డగోలు లాభాలు తెచ్చి పెడుతున్న ఇంధన, బ్యాంకింగ్ రంగాలను జాతీయకరణ చేయాలి. అప్పుడు ప్రభుత్వ ఆదాయానికి ఎటువంటి ఇబ్బందులూ ఉండవు. అంతే తప్ప మెజారిటీ ప్రజలు వ్యతిరేకిస్తున్న పెన్షన్ సంస్కరణలను అమలు చేయకూడదని కార్మిక సంఘ నాయకులు తెగేసి చెప్తున్నారు. అయితే ...పార్లమెంటు సభ్యుల ఓటింగ్‌తో నిమిత్తం లేకుండా పెన్షన్ సంస్కరణలను దూకుడుగా తీసుకురావడానికి అధ్యక్షుడు మాక్రాన్ తన ప్రత్యేక రాజ్యాంగాధికారాన్ని ఉపయోగించారు. ఫ్రెంచ్ రాజ్యాంగంలో ఉన్న ఆర్టికల్ 49.3 ను కార్మికుల పదవీ విరమణ వయస్సును పెంచడానికి, పూర్తి పెన్షన్ కావాలంటే 43 ఏళ్ల పాటు కార్మికులు పనిచేయాలని, ప్రభుత్వ రవాణా, ఇంధన కార్మికులు కలిగివున్న కొన్ని ప్రత్యేక పెన్షన్ సదుపాయాలు తొలగించడానికి ప్రయోగించారు. ఈ చర్యపై ఉద్యోగ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఫ్రాన్స్ నేషనల్ అసెంబ్లీలోని ఎగువ సభలో పెన్షన్ సంస్కరణల చట్టం ఓటింగ్‌కి పెట్టకుండా బిల్ పాస్ చేయడానికి మాక్రాన్ ప్రభుత్వం ప్రయత్నించిన తరుణంలో హింస ప్రజ్వరిల్లింది ! ఎటువంటి చట్టమైనా....ప్రజాస్వామ్య యుతంగా చర్చకు పెట్టి ఆమోదింపజేసుకోవాలే తప్ప ఏకపక్షంగా రుద్దడమేమిటని కార్మికులు, పెన్షనర్లు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అధ్యక్షుడు మాక్రాన్ మీద రెండు సార్లు అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించారు. అయితే అది వీగిపోయింది. ఫ్రాన్స్ కాంస్టిట్యూషనల్ కౌన్సిల్ పెన్షన్ సంస్కరణలకు దాదాపుగా జై కొట్టడంతో ,ఇదే అదనుగా మాక్రాన్ పెన్షన్ సంస్కరణల చట్టాన్ని ఏప్రిల్ 15న ఆమోదించారు. ఫ్రాన్స్ అధ్యక్షుని ఏకపక్ష ధోరణిపై ప్రజాకోర్టు లోనే ఈ అంశాన్ని తేల్చుకోవాలని కార్మిక వర్గం భావిస్తోంది. ఇప్పటికే తన ఏకపక్ష ధోరణులతో మాక్రాన్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాడు. ఆయన రేటింగ్ 28%కి పడిపోయినట్లు సర్వే సంస్థలు తెలియచేస్తున్నాయి. 2010లో రిటైర్మెంట్ వయసును 60 నుండి 62 కి పెంచినప్పుడు అప్పటి అధ్యక్షుడు నికోలస్ సర్కోజీ తీవ్ర నిరసనలు ఎదుర్కొని, తదనంతరం తన పదవిని కోల్పోయారు. ఎటువంటి చర్చ లేకుండా, వివాదాస్పదమైన పెన్షన్ సంస్కరణలను అమలు చేయాలని అధ్యక్షుడు మాక్రాన్ చేస్తున్న దుందుడుకు ప్రయత్నాలను ఫ్రెంచ్ ప్రజానీకం నిరసిస్తున్నారు. ఫ్రాన్స్‌లో జరుగుతున్న ఈ పరిణామాల ప్రభావం అటు యూరోపియన్ దేశాల పైనా, ఇటు ఓపిఎస్ (గ్యారంటీ పింఛను పథకం) కావాలని నిరసనలు జరుగుతున్న మన దేశంపై సైతం పడే అవకాశం ఉంది.మాక్రాన్ నిరంకుశ అధికారంతో చట్టాన్ని చేసిన తర్వాత కూడా ఫ్రెంచ్ కార్మికవర్గం వెనకంజ వేయలేదు. జూన్ 6న మరోసారి ఫ్రెంచ్ కార్మిక సంఘాలు దేశవ్యాప్త ఆందోళనా దినం ప్రకటించాయి. దాదాపు 14 ఏళ్ల తర్వాత(2009 తర్వాత) మే ఒకటి, 2023న ఫ్రాన్స్‌కి చెందిన 8 కార్మిక సంఘాలు ఒక్క తాటి మీదకి వచ్చి నిరసనల్లో సమరశీలంగా పాల్గొన్నాయి. జూన్ 6న అంతకంటే తీవ్రస్థాయిలో పాల్గొనే పరిస్థితి ఉంది. దీంతో మాక్రాన్ ప్రభుత్వం గడగడ వణికే పరిస్థితి ఏర్పడింది.! ఫ్రెంచ్ కార్మికవర్గం సాగించే పోరాటం నుండి ప్రపంచ వ్యాప్తంగా కార్మికవర్గం స్ఫూర్తి పొంది పోరాటాలను ఉధతం చేయాలి.

# మణిపూర్‌లో భయం గుప్పిట్లో బాధితులు..



ఆకాశాన్ని అతుక్కున్నట్టు కనిపించే ఎత్తైన కొండలు, పాతాళాన్ని చూస్తున్నట్టుండే అందమైన లోతైన లోయలు, ఆహ్లాదకరమైన వాతారణం అద్భుతమైన జంతుజాలం, విస్తారమైన వృక్షజాలం పూల కిరీటం ధరించిన మణిపూర్ లో నిత్యం దేశీయ, విదేశీ పర్యాటకులతో కళకళ లాడే రాష్ట్రంలో ఇళ్లకు కులంపేర్లు వేలాడదీసుకొని ఇంటిగేట్లకు భయం బొమ్మలు తగిలించుకొని, గుండెల నిండా ప్రాణ భయం దాచుకొని, నిర్మానుష్యమైన వాతావరణంలో కాలం గడుపుతున్నారు. ఇంతటి దుస్థితికి కారణాల లోతుల్లోకి తొంగిచూస్తే, మార్చి 27 వ తేదీన మణిపూర్ ఉన్నత న్యాయస్థానం తన పరిధులు దాటి ఒక ఉత్తర్వును జారీ చేసింది. షెడ్యూల్డ్ తెగల జాబితాలోకి "మైతే" కులం వారిని చేర్చాలని చేసుకున్న విజ్ఞప్తిని అంగీకరించే నివేదికను నాలుగు వారాలలోగ షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చడానికి తగిన సిఫారసు చేయాలని మణిపూర్ ఉన్నత న్యాయస్థానం ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ విషయమై మైతే కులం వారు కేంద్ర ట్రైబల్ మినిస్ట్రీని గతంలో సంప్రదించగా వారికి అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఆ దిశగా మణిపూర్ ప్రభుత్వం తగిన నివేదికను తయారు చేసింది. ఈ విషయాన్ని సవాల్ చేస్తూ హిల్ ఏరియాస్ కమిటి చైర్ పర్సన్ బీజేపీ ఎమ్మెల్యే దింగన్గలుంగ్ గ్యాంగ్ మెయి సుప్రీమ్ కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ విషయం మీద ఆల్ ట్రైబల్ స్టూడెంట్స్ యూనియన్ మణిపూర్ తో పాటు ఇతర ఆదివాసీ సంఘాలు సంయుక్తంగా ఆదివాసీ సంఘీ భావ ప్రదర్శన మే నెల మూడవ తేదీన మణిపూర్ లో నిర్వహించాయి. ఆదివాసులు మైతే యుల మధ్య చెలరేగిన వివాదం అడవులు తగలబడినట్టు మణిపూర్ తో పాటు నాగాలాండ్, మిజోరాం, అస్సాం, సిక్కిం వంటి రాష్ట్రాలతో పాటు అనేక ప్రాంతాలలో ఈ సమస్య రగులుకుంటున్నది, మూడవ తేదీన జరిగిన హింస లో 60 మంది అమాయక ఆదివాసులు ప్రాణాలు కోల్పోయారని ముఖ్యమంత్రి బీరేంద్ర సింగ్ ప్రకటించారు. వందలాది ఆదివాసీ గ్రామాలు మంటల్లో కాలిపోతున్నాయి, వారు ప్రార్థించే రెండు వందల చర్చిలు ధ్వంసం చేయబడ్డాయి. వేలాదిమందికి గాయాలయ్యాయి, దాదాపు 50 వేల మంది వారి నివాసాలు వదిలిపెట్టాల్సి వచ్చింది. నాలుగు వేల ఇల్లు మంటల్లో బూడిదయ్యాయి. ఆదివాసీ స్థానం సంపాదించడం కోసం మైతే ఆధిపత్య కులం వారు చూపుతున్న ఒకే ఒక్క కారణం తక్కువ ప్రదేశంలో ఎక్కువమంది జీవించవలసి వస్తుంది, అత్యధిక ప్రదేశంలో అతి తక్కువ జనాభా నివసిస్తున్నారు, దీనివల్ల మయన్మార్, బంగ్లాదేశ్ చొరబాటు దారులు ప్రవేశించడం వల్ల దేశ అంతర్గత భద్రతకు ముప్పు ఉందని వారి వాదన. నివాస ప్రదేశం తక్కువగా ఉందని చెప్పి ఆధిపత్య జాతులకు ఆదివాసి హోదా ఇవ్వడం ఏ మాత్రము అంగీకరించదగినది కాదు. రిజర్వు ఫారెస్ట్ లోకి మైదాన ప్రాంతం వారి అనుమతులివ్వడమంటే కార్పొరేటీకరించడం, భూగర్భ వనరులు, జాతి సంపద వంటివి భావి తరాలకు కారువవుతాయి. దేశంలో సమతుల్య వాతావరణం దెబ్బతింటుంది. ఇప్పటికే మారిన గ్లోబల్ వార్మింగ్ వలన అకాల వర్షాలు, తుఫానులు, అతివృష్టి, అనావృష్టి పెరిగిపోతున్నది. ఇదొక దేశ సమస్యగా మారిపోతుంది. వ్యాపారులు చట్టాల లోని లొసుగులను తమకు అనుకూలంగా మార్చుకుంటారు.

దేశంలోని సుమారు ఆరు లక్షల గ్రామాలలో దళితుల నివాసాల చుట్టూ వందలాది ఎకరాల భూమి ఖాళీగా ఉంటుంది కానీ ఆధిపత్య కులం వారు అక్కడ ఇల్లు కట్టుకోరు. ఒక జాతి అంటే ప్రత్యేకమైన సంస్కృతి, భాష లేదా యాస చరిత్ర, కట్టుబాట్లు, ఆహారపు అలవాట్లు ఉంటాయి. ఆదివాసులకు కూడా వారి సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక వెనుకబాటుతనం, వేలాది సంవత్సరాలుగా ఆ అడవులు అరణ్యాలను నమ్ముకుని వాటిని కాపాడుకుంటూ జీవిస్తున్నారు. స్థలం సమస్య తలెత్తినప్పుడు సింగపూరు లాగ ప్రత్యామ్నాయాలు ఆలోచించాలి గానీ, ఏకంగా జాతి లోకి చొరబడటం వల్ల ఆ జాతి వారి యొక్క అస్థిత్వాన్ని దెబ్బతీయడమని పరిగణించాలి. మణిపూర్ లో మైతే , నాగ , కుకీ అనే జాతులు బలమైనవి, ఇంఫాల్ రాజధాని, తొమ్మిది జిల్లాలలో 40 లక్షల జనాభా వుంది, 60 మంది %మీూా% లు వున్నారు వీరిలో 40 మంది మైతే జాతి వారు వున్నారు. 1998 నుంచి నేటి వరకు మైతే జాతికి సంబంధించిన వారే మణిపూర్ ముఖ్యమంత్రి సీటులో పాలన సాగిస్తున్నారు, ప్రభుత్వ రంగంలో 65 శాతం ఉద్యోగులు వీరే, రాష్ట్ర ఖజానాలో దాదాపు 70 శాతం నిధులు ఈ జాతి వారి అభ్యున్నతికే ఉపయోగించబడుతున్నది . కొండ ప్రాంతాలలో నివసిస్తున్న నాగాలు, కుకీలు వంటి వారికి చదువులు లేవు, మంచి నీరు దొరకవు ఇప్పటికీ పారే నీటితో గొంతు తడుపుకోవాలి. కట్టెలతో వంట చేసుకోవాలి, మహిళలకు కూడా స్నానపు గదులు, మూత్రశాలలు లేవు, ప్రభుత్వ యంత్రరంగంలో ప్రాతినిధ్యం అతి స్వల్పం, పాలనలో అత్యల్పం. మణిపూర్ రాజధాని నగరమైన ఇంఫాల్ ఇంఫాల్ ఈస్ట్– వెస్ట్, తోబల్, బిష్ణుపూర్ వంటి జిల్లాలో మైతే కులం హిందువులు 75 – 80 శాతం వున్నారు. వీరికి పాలనలో, యంత్రంగంలో వీరే అధికంగా ఉండడం వలన జాతి ప్రాధాన్యం గల ఈ రాష్ట్రంలో మైతే ల అవసరాలు మాత్రమే తీరుతున్నాయి, ప్రత్యేక దేశం భారత్ లో వేము ఉండమని స్వాతంత్రానికి పూర్వం నుండే పోరాడుతున్న మణిపురి మాట్లాడే మైతే లు నాగాలు, కుకీలు ఇతర ఆదివాసీ కులాల పట్ల చూపుతున్న జాతి వివక్ష , కుల భేదం, పరాయీకరణ లు అతి పెద్ద ఆత్మ గౌరవ సమస్యగా పరిగణించింది. ఇక పోతే మత వివక్ష తీవ్రంగా పెరుగుతున్నది. ఏప్రిల్ 3 వ తేదీ ఒక్క రాత్రి సుమారు 200 చర్చిలు ఖాళీ బూడిదగా మారాయి. ఈ పరిస్థితిని అదుపు చేయడానికి రాజ్యాంగంలోని ఆర్టికల్ 355 ను అనుసరించి రాష్ట్రాన్ని కేంద్రం చేతుల్లోకి తీసుకుంది. క్రైస్తవులు మెజారిటీ గా వుండే ఈశాన్య రాష్ట్రాలలో కూడా మత వివక్ష ఎక్కువే, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, మిజోరాంలలో చర్చిలు నిర్మాణం చెయ్యకుండా అడ్డుకున్నారు, ప్రార్థనలు జరపకుండా నిరోధించారు. చర్చిలకు వెళ్లే ఆదివాసులకు ST హోదా తొలగించాలని కొన్ని సంస్థలు ఆదివాసులకు వ్యతిరేకంగా పనిచేస్తున్న సందర్భాలు అనేకం వున్నాయి. ఇకపోతే, ఏదైనా ఒక కులం వారిని ST జాబితాలో తొలగించడం లేదా కలపడం చెయ్యాలంటే రాజ్యాంగం లోని ఆర్టికల్ 342 ప్రకారం గవర్నర్ల సహకారంతో, నోటిఫికేషన్ విడుదల చేసి రాజ్యాంగ బద్ధంగా రాష్ట్రపతి చెయ్యాలి, రాష్ట్రపతి కి గల అధికారాలను భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ ప్రక్రియతో సంబంధం లేకుండా కేంద్ర గిరిజన శాఖ సిఫారసు మేరకు, ముఖ్యమంత్రి నివేదిక రూపొందించడం, హై కోర్టు ఆర్డర్ వేయడం అన్నీ ఆధిపత్య కులాలకు అనుకూలంగా జరిగిపోతున్నాయి. రాజ్యాంగంతో సంబంధం లేకుండా, రాజకీయ పార్టీల కను సన్నల్లో జరుగుతున్నాయని చెప్పడానికి ఇదొక పెద్ద ఉదాహరణ. కేంద్ర రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉండడం వలన జాతి వివక్ష – మత విద్వేషం మితి మీరి పోతున్నది. మైతే జాతి కి చెందిన మణిపూర్ ముఖ్య మంత్రి బీరేంద్ర సింగ్ కుల పక్షపాతంతో వ్యవహరించడం, ప్రభుత్వ ప్రేరేపిత నిర్మాణాత్మక హింసను ప్రోత్సహిస్తున్నారని అన్ని వర్గాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పుడు జరుగుతున్న హింసాకాండకు, మారణ హోమానికి బీరేంద్ర సింగ్ బాధ్యత వహించాలని మానవ హక్కుల, ఆదివాసీ హక్కుల సంఘాలు పట్టుపడుతున్నాయి. క్రైస్తవులు అధికంగా జీవించే చురచందపూర్ జిల్లాలో " కనబడితే కాల్చివేత ఉత్తర్వు" లిచ్చిన ప్రభుత్వం వారి అణచి వేతకు తీసుకున్న కఠిన మైన చర్యగా కనబడుతున్నది. అసమ్మతులు, అసంతృప్తులతో కూడిన ప్రజా ఉద్యమాలు పెల్లుబికినప్పుడు చర్చల ద్వారా పరిష్కారం చూపడం ప్రభుత్వాలు చెయ్యవలసిన పని అందుకు రాజ్యాంగం వున్నది. మణిపూర్ విషయంలో ఆర్టికల్ 371 సి ప్రకారం కమిటీ నియమించి తగిన పరిష్కారం చూపవచ్చు,ప్రజల మధ్యన, జాతుల మధ్యన పరస్పర గౌరవం ఇచ్చి పుచ్చు కోవడం వంటి పద్ధతుల మీద అవగాహన పెంచడం వారి జీవితంలో ఒక భాగం చెయ్యడం వంటి మంచి పద్ధతులు ప్రవేశపెట్టాలి. అధికారం చేతిలో వున్నదని ప్రజల అభీష్టాలను పట్టించుకోకుండా, దేశ స్వాతంత్ర సందర్భంలో చేసుకున్న ఒప్పందాలను నీరుగార్చి తీసుకుంటున్న నిర్ణయాలు దేశ అంతర్గత భద్రతకు ముప్పు తెస్తాయన్న విషయం విస్మరించరాదు. దేశం కోసం కాకుండా, నిన్న కాశ్మీరీ పండిట్లకోసం, నేడు మణిపురి" మైతే" బ్రాహ్మణుల కోసం రేపు మరొకరికోసం అందులో మతం పార్శ్వం ప్రధాన కేంద్రంగా ఉండటం దేశ భవిష్యత్తుకు నష్టం కట్టబెడతాయి. కాబట్టి మణిపూర్ గాయాలపై కారం చల్ల కుండా మచ్చలతో సహా పూర్తిగా నయం చేసే చర్యలు తీసుకోవడం సరిహద్దు రాష్ట్రాలలో ఇటువంటి పద్ధతులకు బాటలు వేస్తే దేశానికి రక్షణ కవచం తొడుగుతున్నట్టే.



**పులుగుజ్జు సురేశ్ , అధ్యక్షులు**

## చీకటి



క్రమక్రమంగా ఆక్రమిస్తోంది చీకటి
ఒక పథకం ప్రకారమే బయల్దేరిన చీకటి
దేశమంతా విస్తరిస్తోంది!
మన అస్తిత్వాల మీద
చారిత్రక మూలాల మీద
నల్ల మబ్బుల్లా కమ్ముకుంటోంది
చీకటిని చింతిస్తూ కూర్చుంటే
దీపం వెలగదని తెలిసే
పద్దెనిమిది వందల మంది యోధులు
నిరసన పత్రాలను వెలుగు బాణాలుగా
సంధించి వదిలారు
అయినా ఉప్పొంగిన కెరటాల్లా
దూసుకొస్తున్న చీకటి
మన జ్ఞాననేత్రాలను పెకలించి
అజ్ఞానంలోకి విసిరేసే పెనుచీకటి
దేశమంతా చీకట్లో తచ్చాడే రోజు
ఎంతో దూరంలో లేదనిపిస్తోంది

చారిత్రక సత్య పాఠాలను వదిలేసి
సరికొత్తగా చీకటి పాఠాలను వల్లె వేసే
అంధ ప్రపంచమొకటి పొడుచుకొస్తోంది
ఈ చీకటిని ఛేదించాలంటే
పద్దెనిమిది మంది యోధులతోపాటు
ప్రతి పౌరుడూ ఒక కాంతి ఖడ్గం
కావాల్సిందే
చీకటిని కడిగేసే వెలుగు కాగడాలు
ధరించి
నింగి నేలంతా కదం తొక్కాల్సిందే
దేశం దారితప్పి చీకట్లో కలవకముందే
కళ్లు తెరిచి కాంతికిరణాలమవ్వాల్సిందే!

**– చిత్తలూరి**

## మాట మంచిదే .. కానీ..?



ఆ మాట మంచిదే
ఆత్మహత్యలాపితే
దెబ్బ తిన్న కుర్రకారు
ఎమోషన్లలో మోషన్
ఆపితే కౌన్సెలింగ్ ఓకె
ఒక ప్రాణం మిగిలినట్టే
ఒక దీపం నిలిపినట్టే!

ఆత్మహత్యలన్నింటికీ
కౌన్సిలింగే హోల్డింగా?
అయితే ఏ కౌన్సిలింగుతో
ఆకలి చావును ఆపగలవు
ఇంకెలాంటి కౌన్సెలింగుతో
బ్యాంకు అప్పు వసూళ్ళకు
వీధిన పడేసిన రైతు పరువు
ఆత్మహత్య నాపగ ఓదార్చగలవు
కడుపు నిండని చెమట జీవులు
పనుల కోసం పరాయి ఊళ్ళకెళ్ళి
బతక (బతుకు) లేక ఉరి దారి పడితే
ఏ కౌన్సెలింగుతో దారి చూపగలవు?

కోట్లు మింగి ఎగ్గొట్టిన కార్పొరేటుకు
విదేశీ పరుగు వీసాల కౌన్సెలింగా
కష్టంతో జాతి ఆకలాపే శ్రములకు
వీధివసూళ్ళ ఉరితాళ్ళ ఊరేగింపా?

మాట మంచిదే కదా అంటూ
అన్నింటికీ అదే మం(చి)దనడం
పాలక విధాన హత్యలు దాచేసి
ఆత్మహత్యను బూచీ చేయడమేగా!
('ఆత్మహత్యల నిరోధంలో మీడియాదే
కీలక పాత్ర' అని
ఓ అధికారి ఉపదేశం చదివాక)

**– ఉన్నం వెంకటేశ్వర్లు**

# కాంగ్రెస్ కు ప్రియాంక చికిత్స....

హైదరాబాద్, మే 11, :తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకింకా ఆరు నెలల గడువుండగానే టీ.కాంగ్రెస్ నేతలు ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టారు. యూత్ డిక్లరేషన్ పేరిట అగ్రనేత ప్రియాంకా గాంధీ చేత యువతకు గాలమేస్తూ తాము అధికారంలోకి వస్తే అమలు చేస్తామంటూ ఓ వరాల జల్లును ప్రకటించారు. రూ.4 వేల రూపాయల నిరుద్యోగ భృతి, మొదటి ఏడాదే 2 లక్షల ఉద్యోగాల భర్తీ వంటి ఆశలు యువతలో రేకెత్తించేలా యూత్ డిక్లరేషన్ రూపొందించారు. తన సొంత లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఏర్పాటు చేసుకున్న బహిరంగ సభలో తన బలాన్ని చాటేందుకు, తనకున్న ఫ్యాన్ ఫాలొయింగ్‌ని అధిష్టానానికి తెలియజెప్పేందుకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రయత్నించారు. అంతా ఎదురు చూసిన ప్రియాంకా గాంధీ హైదరాబాద్ పర్యటన ముగిసింది. ఇపుడే అసలు సందేహాలు తెరమీదికి వస్తున్నాయి. కష్టాల కాంగ్రెస్‌ను ప్రియాంక గట్టెక్కిస్తారా..? తెలంగాణలో తొలిసారిగా అడుగుపెట్టిన ఇందిర వారసురాలు.. నిజంగానే ఆమె వారసురాలని అనిపించుకుంటారా?? తాజాగా ప్రియాంకా గాంధీ సభ తర్వాత ఇవే ప్రశ్నలు అన్ని చోట్ల వినిపిస్తున్నాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని తన చేతులమీదుగా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అదే తెలంగాణ రాష్ట్రంలో దాదాపు పదేళ్లుగా అధికారానికి దూరంగా ఉంటుందని ఆ పార్టీ నేతలు అస్సలు ఊహించ లేదు. కానీ వారి అంచనాలను, ఊహలను తారు మారు చేసింది తెలంగాణ ప్రజానీకం. దాన్ని అనుకూలంగా మలచుకున్న కేసీఆర్.. తెలంగాణలో విపక్షమనేదే లేకుండా చేసుకునే వ్యూహాన్ని అమలు చేశారు. దాదాపు సక్సెస్సయ్యారు కూడా. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచిన ఎమ్మెల్యేలలో మూడింట రెండొంతుల మంది టీఆర్ఎస్ (ఇపుడు బీఆర్ఎస్) పార్టీలో చేరిపోయారు. దాంతో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హోదాను కూడా కోల్పోయింది. కేసీఆర్ మిత్ర పక్షమయిన ఎంఐఎం పార్టీనే ఇపుడు తెలంగాణలో గుర్తింపు పొంది ప్రతిపక్ష పార్టీ. ఇప్పుడు అదే తెలంగాణ గడ్డపై ఎలాగైనా ఫినిక్స్ పక్షిలా ఎగరాలన్నది కాంగ్రెస్ పార్టీ కల. అందుకు ఎన్ని ప్రయత్నాలు చెయ్యాలో అన్నీ చేస్తోంది. తాజాగా యువ సంఘర్షణ పేరిట ప్రియాంకాగాంధీని రంగంలోకి దించడం, డిక్లరేషన్ పేరిట హామీలు గుప్పించడం లాంటివి అందులో భాగమే.అయితే కాంగ్రెస్ పార్టీ ఈ పరిస్థితికి దిగజారడానికి కారణాలు ప్రత్యేకంగా వెతుక్కోవాల్సినవసరం లేదు. ఒకప్పుడు పార్టీలో ఎటు చూసినా హేమా హేమీలే కనిపించేవారు. అలాంటి తెలంగాణలో కేసీఆర్ అధికారంలోకి రాగానే? చాలా మంది నేతలు అధికార పార్టీలోకి దూకేశారు. కాంగ్రెస్ పార్టీతో అనుబంధానికి గుడ్ బై చెప్పేశారు. ప్రస్తుతం పేర్లు ప్రస్తావించాల్సిన అవసరం లేదు కానీ, గడిచిన దశాబ్దా కాలంలో ? ఒకప్పుడు తాము కాంగ్రెస్ నేతలమన్న సంగతిని వారు కూడా మర్చిపోయేంతగా వారిలో మార్పు వచ్చింది. ఇక తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో మిగిలిన నేతల్లో సఖ్యత గురించి, ఆ పార్టీలో ఎప్పుడూ ఉండే ప్రజాస్వామ్యం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆ ప్రజాస్వామ్యాన్ని అడ్డం పెట్టుకొనే? గాంధీ భవన్ సాక్షిగా పార్టీలో ఎవరి దారి వారిదే అన్నట్టుంది పరిస్థితి. నిజానికిది పార్టీలో కొత్తగా వచ్చిన మార్పేమీ కాదు.. 80వ దశకం నుంచి ఈ ధోరణి కాంగ్రెస్ పార్టీలో వుండింది. అయితే పీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డిని తీసుకొచ్చి పెట్టిన తర్వాత ఢిల్లీ కాంగ్రెస్ నేతలపై తెలంగాణలో మెజార్టీ కాంగ్రెస్ సీనియర్ నేతలు అంతెత్తున మండిపడ్డారు. వాటి ప్రభావం హుజారాబాద్ ఉప ఎన్నికల్లో ఓ మాదిరిగా కనబడ్డా? మునుగోడు బై ఎలక్షన్స్ నాటికి ఓ క్లారిటీ వచ్చేసింది. సోదరుడు కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీలో చేరిన తర్వాత అన్న కోమటి రెడ్డి వెంకటరెడ్డి? పార్టీలో సృష్టించిన అలజడి.. ఆస్ట్రేలియా టూర్‌కెళ్లి.. అక్కడ పార్టీపై మాట్లాడిన మాటలు? టి.కాంగ్రెస్ నేతలు ఎంత కలిసికట్టుగా ఉన్నారో తెలంగాణ జనాలకు క్లారిటీ వచ్చేసింది. ఆ తర్వాత కూడా సీనియర్లు సృష్టించిన అలజడికి తెలంగాణ కాంగ్రెస్ ఒకప్పటి ఇంచార్జ్ మాణికం



ఠాగూర్ ఈ తెలంగాణ కాంగ్రెస్‌కో దండం అంటూ వెళ్లిపోయిన సంగతి కూడా తెలుసు. ఆ తర్వాత కొత్త ఇంచార్జ్ అ రావడం? బుజ్జగింపులు, బతిమాలడాలు? కాంగ్రెస్ నేతలకు కొత్త కాదు? దశాబ్దాలుగా చూస్తున్న తెలంగాణ జనాలకు కొత్తగా ఏం అనిపించలేదు. కొత్త ఇంచార్జ్ రావడం వల్ల ఎంత వరకు ఫలితం ఉందా అంటే అది కూడ క్వశ్చన్ మార్కే. ఇన్ని కుమ్ములాటలు? కొట్లాటలు, గ్రూపులు ఉన్న కాంగ్రెస్ పార్టీకి అంతో ఇంతో ప్లస్ ఏదైనా ఉందంటే కార్యకర్తల బలం. ఇంకా మిగిలే వున్న ఓటు బ్యాంకు కూడా పార్టీ నేతల్లో దింపుడు కల్లం ఆశలు రేపుతోంది. దాన్ని నమ్ముకునే నాయకులు అన్ని రకాల యాత్రలు చేస్తున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రియాంక అనే అస్త్రాన్ని తెలంగాణలో ప్రయోగిస్తోంది కాంగ్రెస్. చూడ్డానికి అచ్చం నాటి ఇందిరమ్మను తలపించే ప్రియాంక ఎలాంటి మ్యాజిక్ చేస్తారన్నదే ఇప్పుడు ప్రశ్న. యూపీ ఎన్నికల్లో ఫస్ట్ టైం నేరుగా పార్టీని గెలిపించే బాధ్యతలు స్వీకరించారు ప్రియాంక. యోగీ దెబ్బకు యూపీలో పెద్దగా మ్యాజిక్ ఏం జరగకపోయినా? ఆమె గురించి యూపీ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు మాత్రం అంతో ఇంతో తెలిసింది. అప్పటి నుంచి యాక్టివ్ పాలిటిక్స్‌లో చురుగ్గానే ఉంటూ వస్తున్నారు. తాజాగా కర్నాటక ఎన్నికల ప్రచారంలో కూడా తన సోదరుడు రాహుల్‌తో పాటు బరువు బాధ్యతల్ని తన భుజాలపైనే మోశారు. అలా అక్కడ ఎన్నికల ప్రచారం ముగిసిందో లేదో.. నెక్స్ట్ టార్గెట్ తెలంగాణ రాష్ట్రమే కాబట్టి? ఇక్కడ మీటింగ్ ప్లాన్ చేశారు. నిరుద్యోగ సంఘర్షణ సభ పేరుతో గడిచిన పదేళ్లుగా తెలంగాణలో నిరుద్యోగ సమస్యపై సరూర్ నగర్ సభ సాక్షిగా సమర శంఖం పూరించారు. సరిగ్గా 43 ఏళ్ల క్రితం? ఇందిరాగాంధీ సృష్టించిన మ్యాజిక్ ప్రియాంకా గాంధీ సృష్టించగలరా..? తాజా సభతో చర్చ ఆ దిశగానే జరుగుతోంది. నిజానికి 1980లో జరిగిన మ్యాజిక్ గురించి ఈ తరంలో చాలా మందికి తెలియకపోవచ్చు కానీ? పాత తరం నేతలకు, ఇంట్లో 50 ఏళ్లు దాటిన వారికి బాగానే గుర్తుంటుంది. 1980లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో ఇందిరాగాంధీ తెలంగాణలోని మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేశారు. నిజానికి అప్పటికి ఆమె 1977లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ కంచుకోటగా భావించే రాయ్ బరేలీ నుంచి జనతా కూటమి అభ్యర్థి రాజ్ నారాయణ్ చేతుల్లో ఓడిపోయారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఆమెను కాంగ్రెస్ బలంగా ఉండే దక్షిణాదిలో పోటీ చెయ్యాలని అప్పటి సీనియర్ నేతలు సూచించారు. వారి సూచన మేరకు మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి బరిలోకి దిగారు. సుమారు 2 లక్షల మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఆమె ఒక్కరే కాదు? ఆమెతో పాటు అప్పుడు తెలంగాణలో ఉన్న 15 లోక్ సభ స్థానాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 42 లోక్ సభ స్థానాలుంటే అందులో 41 స్థానాల్లో కాంగ్రెస్ విజయభేరి మోగించింది. మిగిలిన ఒక్క స్థానమైన పార్వతీపురం పార్లమెంటరీ నియోజకవర్గంలో కిశోర్ చంద్రదేవ్ కాంగ్రెస్ యూ తరపున గెలిచారుసో.. అప్పుడు ఇందిర కష్టాల్లో ఉంటే? ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉంది. అదే తేడా. మరి అప్పుడు ఇందిరమ్మ ఆదుకున్న తెలంగాణను.. ఇప్పుడు అచ్చం ఇందిరమ్మ రూపంలోనే ఉంటుందని భావించే ప్రియాంక గాంధీ మెస్మరైజ్ చేస్తారా అన్నదిపుడు పెద్ద ప్రశ్న. మే 8న జరిగిన సరూర్ నగర్ సభలో ఆమె ప్రసంగించిన తీరు చూస్తే ఇందిరమ్మ దింపేసినట్లే అనిపించింది. తనను ఇందిరమ్మ అని సంబోధించడం తనపై బాధ్యతను పెంచేసిందంటూ తెలంగాణ బాధ్యతలను ఆమె భుజానికెత్తుకున్నట్లే కనపించారు. ఇందిర రూపం మళ్లీ వర్కౌట్ అవుతుందా..? మే 8 నాటి సభ ప్రధాన ఉద్దేశం అదే. కాంగ్రెస్ నేతలంతా ఆమె మ్యాజిక్ పని చేస్తుందనే భావిస్తున్నారు. మరోవైపు పార్టీలో ఏ చిన్న తేడా వచ్చినా హైకమాండ్ దగ్గరే తేల్చుకుంటాం అనే నేతలకు.. ఇప్పుడు నేరుగా ప్రియాంక రూపంలో ఆ హైకమాండే వాళ్ల దగ్గర కొచ్చింది. తమ మధ్య జరుగుతున్న ఆధిపత్య పోరు గురించి హైకమాండ్‌కేం చెబుతారో చూడాలి. అయితే ఇప్పుడు ప్రియాంక వచ్చినప్పుడు కూడా ఫైర్ బ్రాండ్‌గా పేరున్న కోమటి రెడ్డి వెంకటరెడ్డి విదేశీ పర్యటనలో ఉండటం విశేషం.ఇక్కడ ఇంకో సంగతి ప్రస్తావించాలి. ఆంధ్రప్రదేశ్ విడిపోక ముందు.. వైఎస్ సీఎంగా ఉండగా అంటే 2009లో జరిగిన ఎన్నికల్లోనే తెలంగాణలో ప్రియాంక గాంధీ ప్రస్తావన వచ్చిందని కూడా చెబుతారు. మెదక్ నుంచి ఇందిర పోటీ చేసినట్టు 2009 ఎన్నికల్లో ప్రియాంకను కూడా మెదక్ నుంచి పోటీ చెయ్యాలని అభ్యర్థించాలని నాటి కాంగ్రెస్ నేతలు భావించారట. కారణాలు ఏవైతేనేం అది జరగలేదు. ప్రస్తుతం ప్రియాంక వచ్చిన పని అది కాకపోవచ్చు. కాంగ్రెస్ నిరుద్యోగ సంఘర్షణ సభ మాత్రమే కావచ్చు. కేవలం అటు బీఆర్ఎస్‌ను.. ఇటు బీజేపీని టార్గెట్ చెయ్యడానికే కావచ్చు. ఆ పని తెలంగాణ కాంగ్రెస్ లీడర్లు ఎప్పటి నుంచో చేస్తున్నారు. సో? ప్రియాంక నుంచి ఆశిస్తున్నది కేవలం విమర్శలు మాత్రమే కాదు? తమను టార్గెట్ చేస్తున్న పార్టీలపై ఎదురుదాడి చెయ్యడం మాత్రమే కాదు? నిస్తేజంలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తల్లో సరికొత్త జోష్ నింపేలా ఆమె యాక్షన్ ప్లాన్ ఉండాలన్నది వారి ఆశ. అందుకు మే 8న జరిగిన సభలో వేదికపై ఓ వైపు ఇందిర ఉంటే మరో వైపు ప్రియాంక గాంధీ ఫోటోలు పెట్టడమే సాక్ష్యం. నాటి ఇందిరమ్మే మళ్లీ వచ్చిందని ?. తమను గట్టెక్కిస్తుందని? పీసీసీ చీఫ్ రేవంత్ సహా అందరూ ముమ్మాటికీ నమ్ముతున్నారు. ఆ విషయం ప్రియాంకకు కూడా బాగా అర్థమయ్యింది. అందుకే 43 ఏళ్లయిన తర్వాత కూడా తెలంగాణ ప్రజలు ఇంకా ఇందిరమ్మను గుర్తుంచుకున్నారంటూ ఆమె ప్రస్తావనను తీసుకొచ్చారు. మాటలు బాగానే ఉన్నాయి. తనను నయా ఇందిరమ్మగా భావిస్తున్న వారికి అన్యాయం చెయ్యనన్న ప్రియాంక? తెలంగాణ విషయంలో ఇకపై ఎలాంటి స్టెప్స్ వేస్తారన్నదే యావత్ టి.కాంగ్రెస్ నేతల మదిలో మెదులుతున్న ప్రశ్న. మరి యూపీలో సక్సెస్ కానీ ఈతరం ఇందిరమ్మ?తెలంగాణలో పార్టీకి పూర్వ వైభవం తెప్పిస్తారా..? అధికారంలో ఉన్న బీఆర్ఎస్‌ను కాదని? బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం తామేనని పదే పదే చెబుతున్న బీజేపీని కాదని.. మ్యాజిక్ చేస్తారా.. తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త ఊపిని, సరికొత్త రూపాన్ని ఇచ్చి పార్టీని అందలమెక్కిస్తారా..? ఈ మిలియన్ డాలర్ల ప్రశ్నకు కాలమే సమాధానం చెబుతుంది.

## గల్ఫ్ కార్మికులు నవగ్రహా విగ్రహాల కోసం 40వేలు విరాళం అందజేత



జన్నారం, మే 11, ప్రజాపాలన: మండలంలోని రాంపూర్ గ్రామంలో హనుమాన్ నవగ్రహ విగ్రహాలకు 40 వేల రూపాయలను తెలంగాణ గల్ఫ్ కార్మికుల వ్యవస్థాపక అధ్యక్షులు కన్నడ భూమయ్య విరాళం అందజేశారు. గురువారం మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రాంపూర్ గ్రామం లోని ఎస్సీ కాలనీ సమీప కొండపై గత ఏడాది నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో వేద పండితులు నవగ్రహ విగ్రహాలను ప్రతిష్టాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హనుమాన్ భక్తి నియమ నిబంధనలతో పాటించాలన్నారు. ఆంజనేయస్వామి కృప గల్ఫు కార్మికులపై ఎల్లప్పుడూ కలిగి ఉండాలని ఆయన కోరారు. గల్ఫ్ కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టి కోనేల 500 కోట్లతో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసేలా ఆ భగవంతుడు ప్రభుత్వా పెద్దలకి మనుసు కరిగేలా చూడాలని ప్రార్థించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజు రంటెంకి సత్యం, లింగాల వెంకటేష్, తిరుపతి, సంద వెంకటేష్, గ్రామ పెద్దలు పాలేపు జగన్, మోహన్ రావు, గారు, సందినేని సురక్షన్, లింగాల గంగయ్య, స్వామీ, లచయ్య స్వామి, కోమటి రాజేశం, హనుమాన్ మాల స్వాములు, గల్ఫ్ కార్మికుల కుటుంబాలు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## సైన్స్ తరగతి సజీవమైన ఆనందమయ ప్రయోగశాలగా పరిశోధనా కేంద్రంగా మారినప్పుడే దేశం ఉజ్వలంగా ఎదుగుతుంది

### విజ్ఞానదర్శిని సదస్సులో మిచిగన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డా.క్వాజీ అజ్హర్



సైన్స్ బోధన అనేది సృజనాత్మకంగా వైజ్ఞానికంగా ఉండాలి. వైజ్ఞానిక పద్ధతుల్లో బోధన జరిగే అమెరికా జపాన్ జర్మనీ చైనా వంటి దేశాలు సైన్స్ అండ్ టెక్నాలజీలో ఎంతో ప్రగతి సాధిస్తున్నాయి అని మిచిగన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డా.క్వాజీ అన్నారు. ఈరోజు (10-05-20233, బుధవారం) సుందరయ్య విజ్ఞానకేంద్రం లొ విజ్ఞానదర్శిని అధ్యక్షుడు రమేష్ అధ్యక్షతన అమెరికాలో స్కూల్ సైన్స్ - పాఠ్యాంశాలు, పాఠ్యప్రణాళిక, పెడగాజీ అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సులో మాట్లాడుతూ ప్రొఫెసర్ క్వాజీ అజ్హర్ గారు చెప్పింది విని బట్టి కొట్టడం కాకుండా సైన్స్ నేర్చుకోవాలంటే ప్రతి అంశాన్ని ప్రయోగాత్మకంగా పరిశోధించి తెలుసుకోవాలి. సైన్స్ పద్ధతి అనేది ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలి. అమెరికాలో 4వ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రతి తరగతిలో సైన్స్ పద్ధతి అనేది ఒక పాఠ్యాంశంగా ఉంటుంది. సైన్స్ పద్ధతి చెప్పే విధానం పై తరగతికి పొయిన కొద్దీ స్టాండర్డ్ పెరుగుతుంది. ఏ విధంగా సైంటిస్టులు తమ ప్రయోగశాలలో పరిశోధనలు చేస్తారో విద్యార్థులు తరగతి గదిలో అదేవిధంగా పరిశోదాత్మక విద్యను నేర్చుకుంటారు. మన దేశంలో సైన్సును పద్యాలను బట్టి పట్టినట్టు లేదా సైన్ సూత్రం వివరించి దానికి కోసం ఒక ప్రయోగం టీచర్స్ చేసి చూపిస్తారు. ఇదే బోధన పద్ధతి మన కరికులంలో భాగంగా ఉంది. టీచర్లు చెప్తుంటే విద్యార్థులు వినడం మాత్రమే మన దగ్గర ఉంటుంది కానీ అమెరికా సైన్స్ బోధన విధానాన్ని పరిశీలిస్తే ఎందుకు భిన్నంగా ఉంటుంది. టీచర్ సైన్స్ నేర్చుకునే విద్యార్థులకు ఫెసిలిటేటర్ గా మాత్రమే ఉంటారు. విద్యార్థులు స్వయంగా తామే ప్రయోగాలు చేస్తూ పరిశోధనలు చేస్తారు. ఏదైనా సందేహాలు వస్తే నివృత్తి చేయడానికి మాత్రమే టీచర్లు వారి వెనకాల ఉంటారు. విద్యార్థులు స్వయంగా చేస్తూ నేర్చుకుంటారు. ఇది అనేక పరిశోధనల్లో తేలిన సత్యం. అందుకే ఆ బోధనా విధానాన్ని అనుసరిస్తారు దానికి అనుగుణంగానే పాఠ్యప్రణాళికలు, పాఠ్యాంశాలు, బోధనా పద్ధతులు రూపొందించబడతాయి. అందుకే అమెరికాలో ఎందరో నోబెల్ బహుమతి గ్రహీతలు తయారవుతుంటారు. అక్కడ సైన్స్ కూడా వేగవంతంగా ఎదుగుతూ నాణ్యవంతంగా ఉంటుంది. సైన్స్ నేర్చుకోవడంలో మాతృభాష కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పిల్లలకు తమ రోజువారి జీవితంలో వాడుకునే భాష సైన్స్ సులభంగా నేర్చుకోవడానికి తోడ్పడుతుంది. ఫిన్లాండ్ విద్యారంగంలో ముందు వీరిన ఉండడానికి కారణం మాతృభాషలో బోధన ప్రధానం. సైన్స్ బోధన పద్ధతి పూర్తిగా మారాల్సిందే. ఉపాధ్యాయులు నూతన బోధన పద్ధతులను నేర్చుకొని విద్యార్థులను వైజ్ఞానికంగా తీర్చిదిద్దాలి. వైజ్ఞానిక దృక్పథం ప్రతి ఒక్క విద్యార్థి అలవర్చాలి. సైన్స్ తరగతి గది సజీవమైన, ఆనందమయ ప్రయోగశాలగా, పరిశోధన కేంద్రంగా మారిన నాడు భారతదేశం వైజ్ఞానికంగా అగ్రగామిగా నిలుస్తుంది. అందుకు ఉపాధ్యాయులు సృజనాత్మకంగా వైజ్ఞానిక పద్ధతుల్లో కృషి చేయాలి.ఈ సదస్సులో విజ్ఞాన దర్శనీ ప్రధాన కార్యదర్శి విజయ కందుకూరి, కోర్ టీం మెంబర్ శోభారాణి, విజ్ఞానదర్శిని నాయకులు రామకృష్ణ, యాదగిరి పాఠ్యపుస్తక రచయితలు విజయ ప్రతాప్, జయరాజ్ పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు రైతుల పక్షమా మిల్లర్ల పక్షమా చెప్పాలి



టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు రైతుల పక్షమా మిల్లర్ల పక్షమా చెప్పాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. బిజెపి సహచరం నాయకులతో కలిసి మధిర మార్కెట్ యార్డులో వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులను పరామర్శించిన శ్రీధర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలలో రైతులను తీవ్ర ఇబ్బందులు పాలు చేస్తు ఉద్దేశపూర్వకంగా వడ్లను తక్కువ ధరకే మిల్లర్లకు అమ్ముకునే విధంగా కేసీఆర్ ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ కుట్ర చేస్తున్నదని శ్రీధర్ రెడ్డి ఆరోపించారు వడ్లకు మద్దతు ధర 2060 రూపాయలు కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తే ఐకెపి కేంద్రాల ద్వారా పిఎసిఎస్ కేంద్రాల ద్వారా సకాలంలో కొనుగోలు చేయకుండా మిల్లర్లకు ప్రయోజనం కలగజేసేలా వ్యవహరిస్తున్నారని రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాలలో పడిగాపులు కాస్తూ వర్షం భయంతో బిక్కుబిక్కుమంటున్నారని విధి లేని పరిస్థితుల్లో క్వింటాలు 1500కే మిల్లర్లకు విక్రయించవలసిన దుస్థితి దాపురించిందని శ్రీధర్ రెడ్డి ఆరోపించారు. మరొక పక్క కొనుగోలు కేంద్రాలలో కాంటాలు పూర్తయిన తర్వాత కూడా మిల్లర్లు నిబంధనలకు విరుద్ధంగా తేమ తరుగు పేరుతో క్వింటాలుకు 10 కేజీలకు పైగా కోత

# ఉప్పల్ స్కై వాక్ ప్రారంభోత్సవానికి వస్తున్న కేటీఆర్‌ను అడ్డుకొని తీరుతాం




మేడిపల్లి, మే11 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ స్కై వాక్ ప్రారంభోత్సవానికి వస్తున్న కేటీఆర్ ను ఎట్టి పరిస్థితిలో అడ్డుకొని తీరుతామని ఉప్పల్ బీజేవైఎం నాయకులు హెచ్చరించారు. బీజేవైఎం పార్లమెంట్ ఇంచార్జ్ రెవెళ్ళి రాజు అధ్యక్షతన ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో బీజేవైఎం నాయకులు విలేకరులు సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో రెవెళ్ళి రాజు మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తుండడంతో బీఆర్ఎస్ ప్రభుత్వం అసంపూర్తిగా ఉన్న పనులన్నిటినీ తూతూ మంత్రంగా ప్రారంభిస్తుందన్నారు. ఉప్పల్ లో స్కై వే నిర్మాణం పూర్తి కాకుండానే ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న రాష్ట్ర పురపాలక మరియు ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ను ఎట్టి పరిస్థితిలో అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాలుగున్నర సంవత్సరాల నుండి కేటీఆర్ తన శాఖ ద్వారా ఉప్పల్ కు ఏం లబ్ధి చేకూర్చారో చెప్పాలన్నారు. ఉప్పల్ ప్రజల చిరకాల వాంఛ అయినటువంటి జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల మూడు సంవత్సరాలలో ప్రారంభిస్తామని వాగ్దానం చేసిన కేటీఆర్ ఏ ముఖం పెట్టుకొని ఉప్పల్ కి వస్తారని అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నటువంటి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మహిళా పాలిటెక్నిక్ కళాశాలను ప్రారంభిస్తే ఇప్పటిదాకా పనులు ఎందుకు పూర్తి చేయలేదో జవాబు చెప్పాలన్నారు. అలాగే కేసీఆర్ ప్రతి నిరుద్యోగికి నిరుద్యోగ భృతి 3016/- రూపాయలు ఇస్తానని ఇప్పటిదాకా ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు. స్కిల్ తెలంగాణ స్కిల్ హైదరాబాద్ అని గొప్పలు చెప్తున్న కేటీఆర్ ఉప్పల్ లో ఎన్ని స్కిల్ సెంటర్లు ప్రారంభించారో, ఎన్ని స్కిల్ సెంటర్ ల ద్వారా ఎంతమంది ఉపాధి పొందుతున్నారో జవాబు చెప్పాకనే ఉప్పల్లో అడుగు పెట్టాలన్నారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తెలంగాణా సంపత్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని గొప్పలు చెప్పిన కేటీఆర్ ఇప్పటి వరకు ఎంతమంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారో సమాధానం చెప్పాకనే ఉప్పల్లో అడుగు పెట్టాలన్నారు. బీజేవైఎం మేడ్చల్ మల్కాజ్గిరి అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి చెన్నోజు హరీష్ మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా ఉన్నటువంటి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఉప్పల్ ప్రజలు పడుతున్న ట్రాఫిక్ తిప్పలు చూసి అనేక సార్లు ఢిల్లీకి వెళ్లి అప్పటి కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కారీతో సమస్యను వివరించి 680 కోట్ల నిధులతో ఉప్పల్ నుండి నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్ ను ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తే బీజేపీకి, ప్రభాకర్ కు పేరొస్తుందన్న దురుద్దేశంతో బీఆర్ఎస్ పార్టీ పనులను నిలిపివేసిందని, కేటీఆర్ ఉప్పల్ ప్రజలకు క్షమాపణ చెప్పేవరకు ఉప్పల్ లో అడుగుపెట్టనీయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి నాని నాగరాజు గౌడ్, బీజేవైఎం చిలకనగర్ డివిజన్ అధ్యక్షులు డప్పు దత్త సాయి, రావుల అఖిలేష్ గౌడ్, గొరిగె శ్రీకాంత్, సోము బాలకృష్ణ, జశ్వంత్ రెడ్డి, సుమన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో ఉచిత భోజన వసతి



మంచిర్యాల టౌన్, మే 11, ప్రజాపాలన: మంచిర్యాల లోని కూరగాయల మార్కెట్ రోడ్ లో ఉన్న జిల్లా గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతి, యువకులకు మధ్యాహ్న భోజన ఏర్పాటు కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొక్కిరాల సురేఖ మధ్యాహ్న భోజనం పంపిణీ కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం గ్రంథాలయం కు చేరుకుని చదుకున్న అనంతరం సాయంత్రం ఇండ్లకు వెళ్తారని మధ్యలో భోజనం చేయడం లేదని తెలియడంతో మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సూచనల మేరకు మా వంతు సాయంగా భోజనాలు ఏర్పాటు చేశామని అన్నారు. భోజనాలు ఏర్పాటు చేయడం పట్ల పోటీ పరీక్షల సిద్ధం అవుతున్న అభ్యర్థులు సురేఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోటీ పరీక్షల సిద్ధం అవుతున్న అభ్యర్థులు గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామల సదాశివ మాస్టర్ జయంతి వేడుకలు

### కాగజ్ నగర్ పద్మశాలి సేవ సంఘం



ఆసిఫాబాద్ జిల్లా (కాగజ్ నగర్)మే11 (ప్రజాపాలన,ప్రతినిధి) : బహుముఖ ప్రజ్ఞాశాలి సామల సదాశివ మాస్టర్ జయంతి వేడుకలను గురువారం కాగజ్ నగర్ పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి జెడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై సామల సదాశివ మాస్టర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణకు చెందిన తెలుగు, ఉర్దూ, రచయిత హిందుస్థానీ సంగీత పండితుడు, హిందుస్థానీ సంగీతాన్ని, తొలిసారిగా తెలుగు పాటకు లోకానికి పరిచయం చేసిన తొలి తెలుగు రచయిత పద్మశాలి ఆణిముత్యం డాక్టర్ సామల సదాశివ మాస్టర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు సాహితీ సదస్సు సభ్యులు కవి పెండ్యాల కిషన్ శర్మ, కాగజ్ నగర్ పట్టణ పద్మశాలి సేవ సంఘం ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్ కుమార్, గౌరవాధ్యక్షులు కటుకం మధుకర్, బూర సమ్మయ్య, దత్తాత్రి, రాజయ్య, సదానందం, రవికుమార్,తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ కారు స్టీరింగ్ ఎం.ఐ.ఎం చేతిలో ఉంది: భోగ శ్రావణి




జగిత్యాల, మే 11 (ప్రజపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి కారు స్టీరింగ్ ఎం.ఐ.ఎం చేతిలో ఉందని మండిపడుతు ప్రభుత్వంపై వొత్తిడి తెస్తూ ప్రజల రక్షకులైన పోలీసులకే చట్టం పనికిరాని చుట్టమైందని ఓ వర్గానికి చెందిన వందలాది మంది వచ్చి ఆందోళనకు దిగితే నిఘా సంస్థలు నిద్రపోయాయా అని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఎంపీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీతో పాటు 12 మంది హైకోర్టు న్యాయ మూర్తులు బీరప్ప దర్శనానికి వస్తే వీరందరికి అసౌకర్యం కలిగించేలా ప్రధానంగా ప్రాణాలను నిలిపే అంబులెన్స్ ను కూడ డైవర్ట్ చేస్తూ ఆ వర్గం ఆందోళనకు డిగిందని అన్నారు. వాస్తవానికి గత రెండు రోజుల క్రితం బస్సులో జరిగిన సంఘటనలో ఒక మహిళ తనను టిజింగ్ చేస్తున్నారని చంటి పిల్లతో ఉన్న ఆ మహిళ తన భర్తకు చెబితే వచ్చిన వ్యక్తి పోలీసు కావడంతో ఈ సంఘటనకు మతం రంగు పులిమి ఆందోళనకు దిగరని తెలిపారు. ఇద్దరు మహిళల మధ్యన జరిగిన అంశంపై విచారణ చేయకుండ వాస్తవాలను వెలికితీయకుండ ఎం.ఐ.ఎం ఒత్తిడితో ఆ పోలీసు అధికారిపై చర్యలను చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక వర్గానికి కొమ్ము కాస్తోందని ఆరోపిస్తు ఎవరికైనా కష్టం వస్తే పోలీసు స్టేషన్ మెట్లెక్కుతారని అదే పోలీసు స్టేషన్ లోని ఓ పోలీసుకె భద్రత లేకుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నాయా లేవ అని బోగ శ్రావణి ప్రశ్నించారు. జగిత్యాల జిల్లాలో 30 పోలీసు యాక్ట్ అమల్లో ఉందని సభలు సమావేశాలు జనం గుమికూడడం నిషేధముందుని ఆమె గుర్తు చేశారు. ఈ కారే్క్రమంలో చిలకమర్తి మదన్ మోహన్ వీరబత్తిని అనీల్ రెంటం జగదీష్ మరిపెల్లి సత్యం సారంగాపూర్ మండల ప్రెసిడెంట్ ఎండబెడ్ల వరుణ్ కుమార్ సిరికొండ రాజన్న మెరుగు ఉమేష్ రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

## పోలీసులు విధుల పట్ల అంకిత భావంతో పనిచేయాలి

### జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్

### రెబ్బెన పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ



ఆసిఫాబాద్ జిల్లా మే11 (ప్రజాపాలన, ప్రతినిధి) : పోలీసులు విధుల పట్ల అంకిత భావం, చిత్తశుద్ధితో పనిచేయాలని, జిల్లా ఎస్పీ కే సురేష్ కుమార్ అన్నారు. గురువారం జిల్లాలోని రెబ్బెన పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెండింగ్లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను, ఎస్సై భూమేష్ ను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ లో రోజువారీగా నమోదవుతున్న ఫిర్యాదులు, కేసుల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావం గా ఉండాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల బాధ్యత అని, ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. రాత్రి పెట్రోలింగ్లో అధికారులు పాత నేరస్తులను తనిఖీ చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ కు గ్రామాలలో ప్రజలకు, యువకులకు, గ్రామాల వీపివోలు పోలీస్ అధికారులు సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన సిఐ అల్లం నరేందర్, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## వివాహ మహొత్సవములో పాల్గొన్న ఎంపీపీ శిరీష..



ఎర్రుపాలెం మే11 గురువారం (ప్రజాపాలన ప్రతినిధి): మండల పరిధిలోని ఇనగాలిగ్రామంలో పొట్ట పింజర వెంకటేశ్వర్లు ఇంట పెళ్లి సందడి జరిగింది .వారి కుమార్తె వివాహానికి హాజరైన ఎంపీపీ దేవరకొండ శిరీష ,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పంబి. సాంబశివరావు, పెద్ద గోపురం ఎంపీటీసీ సగ్గుర్తి.కిషోర్ బాబు నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా మండల కార్మిక విభాగ కార్యదర్శి కలపాల ప్రవీణ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భాస్కర్ , ఇనగాలి ఎంపీటీసీ నరసింహారావు, కార్యదర్శి వెంకట్రావు ,మాదిరమార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పొట్ట పింజర చిట్టిబాబు, కోట పుల్లయ్య ,వెంకటరమణ ,పెద్దలు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొని దీవించారు.

## యూత్ జోడో బూత్ జోడో శిక్షణ కార్యక్రమానికి హాజరైన నాయకులు జువ్వాడి కృష్ణారావు




కోరుట్ల,మే 11 ( ప్రజాపాలన ప్రతినిధి):జగిత్యాల జిల్లా కేంద్రంలో యువజన కాంగ్రెస్ జిల్లా స్థాయి విస్తృత సమావేశం స్థానిక దేవిశ్రీ గార్డెన్స్ లో గురువారం రోజున యూత్ జోడో బూత్ జోడో శిక్షణ కార్యక్రమానికి రాష్ట్ర యూత్ ఇంచార్జి సురభి దివేది,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి, రమేష్ బాబు, ఖాలిద్ అహ్మద్ లు హాజరైనారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ శ్రేణులకు దిశా నిర్దేశనం చేయడం జరిగింది.. జగిత్యాల జిల్లాలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మరియు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా మధుల నాయకత్వంలో యూత్ కాంగ్రెస్ బలోపేతంగా ఉందని, కాంగ్రెస్ దేశం కోసం చేసిన త్యాగాలను మరియు అభివృద్ధిని ప్రజల్లోకి ఎప్పటిలాగే తీసుకెళ్తూ, బిజేపీ బి ఆర్ ఎస్ ప్రభుత్వాలు చేస్తున్న పనికిమాలిన పాలనను ఇంకా ఎక్కువగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు..జువ్వాడి కృష్ణా రావు ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనగా ప్రతి నిత్యం ధరిస్తున్న నల్ల బ్యాడ్జీని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు పరిశీలించరని తెలిపారు. యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమానికి వచ్చిన యూత్ కాంగ్రెస్ ప్రతినిధులను జువ్వాడి కృష్ణారావు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గం నుండి అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పోతు శేఖర్,అంజి రెడ్డి,రీజ్వాన్ పాషా,బారి, సరికెల్ల నరేష్,ఎంభేరి సత్యనారాయణ,నవీద్,అక్బర్,జాగర్ల మహేష్,ఆసదుల్ల, తహాశీన్,అరుణ్,ముక్కెర రాజేష్, నానెం రాకేష్,బాజోజి సత్య నారాయణ,తీట్ల దేవన్న,మాలేపు భూమయ్య,వెల్మల రాజ నర్సయ్య, అవేజ్,వరుణ్,ప్రశాంత్ లు పాల్గొన్నారు.

## ఈనెల16 లోగా ఇంటర్ సప్లమెంటరీ ఫీజులు చెల్లించాలి

### డీఐఈఓ శ్రీధర్ సుమన్



ఆసిఫాబాద్ జిల్లా మే11 (ప్రజాపాలన, ప్రతినిధి) :ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో ఫెయిలైన ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఈ నెల 16వ తేదీ లోగా సప్లమెంటరీ పరీక్ష్ ఫీజులు చెల్లించాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి (డిఐఈఓ) డా.శ్రీధర్ సుమన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు జనరల్ మరియు ఒకేషనల్ పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులు వార్షిక ఫీజు 500, ప్రాక్టికల్ ఫీజు 210, బ్రిడ్జి కోర్సు ఫీజు 160/- చొప్పున చెల్లించాలని అన్నారు. కళాశాల సిబ్బంది ఆన్ లైన్ లో కన్ఫర్మ్ చేసి ఆన్ లైన్ చెల్లింపులు చేయాలని అన్నారు. కావున విద్యార్థులు వెంటనే తమ వార్షిక పరీక్ష మెమో జీరాక్స్ ప్రతి సమర్పిస్తూ కళాశాలల్లో ఫీజులు చెల్లించాలని సూచించారు. బోర్డు ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాళ్లు వెంటనే తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



ఎర్రుపాలెం మే 11 గురువారం (ప్రజా పాలన ప్రతినిధి):స్థానిక కాంగ్రెస్ కార్యాలయము నందు మధిర నియోజకవర్గ శాసనసభ్యులు భట్టి విక్రమార్క మల్లు కృషితో మంజూరైనటువంటి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులైనటువంటి ముగ్గురు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి ,ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు శీలం శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు ,అనుమలు వెంకట కృష్ణారావు ,నాయకులు కంచర్ల వెంకటనరసయ్య, గుడేటి.బాబురావు, వెంకటనారాయణ , బాణావతు శ్రీను, దేవరకొండ అనిల్ కుమార్ ,మేరి చిన్నయ్య, దేవరకొండ ఏడుకొండలు ,లబ్ధిదారులైనటువంటి వాగదాన్ని సాంబశివరావు తెల్లపాలెం ,డి రమాదేవి , అయ్యవారిగూడెం ,కన్నబోయిన రామకృష్ణ మామునూరు, వీరికి అందజేయడం జరిగింది.

## కంటివెలుగును సద్వినియోగం చేద్దాం..: వార్డ్ కౌన్సిలర్ కర్నాటి భారతి సర్వయ్య



మధిర మే 11 ప్రజా పాలన ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ కంటి వెలుగు పధకంను మధిర మున్సిపాలిటీ పరిధి లో మధిర మునిసిపాలిటీ చైర్ పర్సన్ మొండితోక లతాజయాకర్, కమిషనర్ రమాదేవిల ఆధ్వర్యంలో గురువారం అన్ని వార్డులతో పాటు 3వ వార్డు ఐన అంబారుపేట గ్రామం ప్రాథమికొన్నత పాఠశాలలో పిహెచ్సి దెందుకూరు వైద్యులు డా పృథ్వి కంటి వెలుగు డా ప్రశాంత్ ద్వారా వార్డు కౌన్సిలర్ శ్రీ మతి కర్నాటి భారతి సర్వయ్య చేతులు మీదుగా రిబ్బన్ కట్ చేసి ఉదయం 9గంటలకు కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ అందత్వ రహిత సమాజం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కంటి వెలుగు కార్యక్రమం ప్రజలుకు ఎంతో ఉపయోగం అని అంబారు పేట గ్రామ ప్రజలు ఈ కార్యక్రమం సంపూర్ణ ముగా సద్వినియోగం పర్చు కోవాలని ఆమె తెలియపరిచి నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్య సిబ్బంది మరియు తెలంగాణ కంటి వెలుగు సిబ్బంది పిహెచ్ఎన్ పద్మావతి హెచ్ఎస్ లంకా కొండయ్య డేటా ఎంట్రీ ఆపరేటర్ వేణుగోపాల్ అప్టో మెట్రిస్ట్ తిరుమల రావు ఎఎన్ఎమ్ లు రాజేశ్వరి, అరుణ, హెల్త్ అసిస్టెంట్ గుర్రం శ్రీనివాసరావు,ఆశ కార్యకర్తలు గ్రామ సీనియర్ ఆర్ఎంపి వైద్యులు అక్కినపల్లి నాగేశ్వరావు గ్రామ పెద్దలు ఈదర కోటేశ్వరరావు లగడపాటి సత్యం, బీసీ కాలనీ ఎస్సి కాలనీ జనరల్ కాలనీ ప్రజలు మరియు మున్సిపాలిటీ సిబ్బంది ప్రవీణ్ మరియు మెప్మా మున్సిపాలిటీ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కాబోయే దంపతులను ఆశీర్వదించిన నాయకులు..



తల్లాడ, మే 11 (ప్రజా పాలన న్యూస్):తల్లాడ మండలంలోని అన్నారు గూడెం గ్రామానికి చెందిన గండు రాముడు కుమార్తె గండు ఉమా (జైలు వార్డెన్) తో ఏలూరుకు చెందిన కాటూరి సురేష్ (జైలు వార్డెన్) తో గురువారం అన్నారుగూడెం గ్రామంలోని సాయిబాబా కళ్యాణ మండపంలో ఎంగేజ్మెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాయకులు తుమ్మలపల్లి రమేష్, మాజీ ఎంపీటీసీ సత్యవతి, పొన్నం కృష్ణయ్య హాజరై కాబోయే వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్. యాకూబ్ పాషా, పులి వెంకట నర్సయ్య, మైమూద్ పాషా, స్థానికులు ఉన్నారు.

## సీఎం కప్పు టోర్నమెంట్ సన్నాహక సమావేశం..



ఎర్రుపాలెం మే 11 గురువారం (ప్రజాపాలన ప్రతినిధి ):స్థానిక మండల కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ దేవరకొండ శిరీష అధ్యక్షతన సీఎం కప్ టోర్నమెంట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీవో శ్రీనివాసరావు,ఎంఈఓ ప్రభాకర్ పీఈటీలు, హాజరయ్యారు. సీఎం కప్పు సన్నాహక పోటీలలో భాగంగా ఈనెల 15,16 ,17 ,తేదీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రుపాలెం నందు సీఎం కప్పు మండల స్థాయి కబడ్డీ ,కోకో ,వాలీబాల్ ,అథ్లెటిక్స్ ,పోటీలను బాలబాలికలకు నిర్వహించాలని ,మండల పరిధిలోని 31 గ్రామ పంచాయతీలకు సంబంధించిన క్రీడాకారులకు, సంబంధిత సర్పంచులకు, సెక్రటరీలకు బాధ్యతలను అప్పజెప్పారు.క్రీడాకారులు తమ ఆధార్ కార్డు ద్వారా ఎంట్రీలు ఈనెల 13వ తేదీన సాయంత్రం 5:00 లోపు రిపోర్టు చేయాలని సర్పంచులకు సూచించారు. 14వ తేదీన డ్రా నిర్వహిస్తామని ఎంపీపీ దేవరకొండ శిరీష తెలిపారు. కార్యక్రమంలోఎంపీడీవో శ్రీనివాసరావు ,ఎంఈఓ ప్రభాకర్ ,ఎంపీడీవో శ్రీనివాసరావు ,వ్యాయామ ఉపాధ్యాయులు చిన్ని విజయరాజు, మారాబత్తుల.జమలయ్య,సత్యనారాయణ రెడ్డి, నాగేశ్వరరావు ,సాంబశివరెడ్డి, రవి, త్రిపుర ,తదితరులు పాల్గొన్నారు . క్రీడాకారులు సంప్రదించవలసిన వారు ఎంఈఓ వై ప్రభాకర్ 995948 3175 ,మరియు జమలయ్య వ్యాయామ ఉపాధ్యాయులు ,733 7291398 ని సంప్రదించవలసినదిగా కోరడమైనది.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి కార్పొరేటర్



మేడిపల్లి, మే11 (ప్రజాపాలన ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపడుతున్న రెండోవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ శంకర్ నగర్ రోడ్ నెంబర్ 2 వార్డ్ కార్యాలయంలో స్థానిక కార్పొరేటర్ పప్పుల రాజేశ్వరి అంజిరెడ్డి తో కలిసి మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు సీఎం కేసీఆర్ ఈ పథకాని రూపోదించారని అన్నారు. ఈ శిబిరంలో ఉచితంగా ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను అందజేస్తుందని అన్నారు. 18 ఏండ్లు పైబడిన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి.వంశీకృష్ణ,కార్పొరేటర్లు భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి,అమర్ సింగ్,కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్,సీనియర్ నాయకులు యాసార మహేష్,బండి శ్రీరాములు గౌడ్,బండి సతీష్ గౌడ్,శానిటరీ ఇన్స్పెక్టర్ జానకి,వైద్య అధికారులు,డాక్టర్స్,ఆశ వర్కర్,ఆర్పీ లు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి



వికారాబాద్ బ్యూరో 11 మే ప్రజాపాలన : డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించి తుది జాబితాను ఈనెల 20 వరకు అందజేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత తహసీల్దార్లను ఆదేశించారు. గురువారం టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీవోలు, తాసిల్దార్లతో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపికపై మాట్లాడుతూ పలు సూచనలు సలహాలు అందజేశారు. లబ్ధిదారుల ఎంపికలో ముందుగా ఇల్లు భూమిలేని అతి నిరుపేద లబ్ధిదారులకు లాభం చేకూరేలా జాబితా తయారు చేయాలన్నారు. కనీసం 20 శాతం మంది అతి నిరుపేద లబ్ధిదారుల ఎంపిక చేసిన తర్వాతనే లాటరీ పద్ధతిలో మిగతా వారిని ఎంపిక చేయాలన్నారు. ఎంపిక ప్రక్రియలో స్థానిక శాసన సభ్యులను భాగస్వాములు చేసి వారి సూచనలను పరిగణలోకి తీసుకొని ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించి తుది జాబితాను ఈనెల 20 వరకు అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, వికారాబాద్ తాండూర్ ఆర్డీవోలు విజయ కుమారి, అశోక్ కుమార్ లతో పాటు సంబంధిత తాండూర్, పరిగి, కొడంగల్, మర్పల్లి, ధరూర్, చౌడాపూర్ మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లలితకుమారి**



వికారాబాద్ బ్యూరో 11 మే ప్రజాపాలన : కాంట్రాక్టు ఉద్యోగాల నియామకాల కొరకు అర్హులైన స్థానిక అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి లలితకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖలో మహిళా సాధికారత కోసం జిల్లా కేంద్రంలో కాంట్రాక్టు ప్రాతిపదికన ఉద్యోగం చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 1) పోస్ట్ పేరు : డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్– ఒక పోస్ట్. (మహిళలు మాత్రమే) అర్హత: సోషల్ సైన్సెస్ / లైఫ్ సైన్సెస్ / న్యూట్రిషన్ / మెడిసిన్ / హెల్త్ మేనేజ్‌మెంట్ / సోషల్ వర్క్ / రూరల్ మేనేజ్‌మెంట్.అనుభవం: సంబంధిత డొమైన్‌లోప్రభుత్వం / ప్రభుత్వేతర సంస్థలతో కలిసి పనిచేసిన అనుభవం కనీసం 3 సంవత్సరాలు.2 ) పోస్ట్ పేరు : జెండర్ స్పెషలిస్ట్ ఖాళీల సంఖ్య – 2. అర్హత: సోషల్ వర్క్ / ఇతర సామాజిక విభాగాల్లో గ్రాడ్యుయేట్. పోస్ట్ గ్రాడ్యుయేట్లకు ప్రాధాన్యత ఉంటుంది. అనుభవం: లింగ ఆధారిత థీమ్‌లలో ప్రభుత్వం/ప్రభుత్వేతర సంస్థలతో కలిసి పనిచేసిన కనీసం 3 సంవత్సరాల అనుభవం. 3) పోస్ట్ పేరు:– ఫైనాన్షియల్ లిటరసీ స్పెషలిస్ట్ ఖాళీల సంఖ్య – 01 అర్హత: ఎకనామిక్స్ / బ్యాంకింగ్ / ఇలాంటి విభాగాల్లో గ్రాడ్యుయేట్. పోస్ట్ గ్రాడ్యుయేట్లకు ప్రాధాన్యత ఉంటుంది. అనుభవం: ఆర్థిక అక్షరాస్యత/ఆర్థిక చేరిక ఫోకస్డ్ థీమ్‌లలో ప్రభుత్వం/ప్రభుత్వేతర సంస్థలతో కలిసి పనిచేసిన కనీసం 3 సంవత్సరాల అనుభవం. 4) పోస్ట్ పేరు : అకౌంట్స్ అసిస్టెంట్ ఖాళీల సంఖ్య – 01అర్హత: గ్రాడ్యుయేట్ / డిప్లొమా ఇన్ అకౌంట్స్ / సబ్జెక్టుగా ఖాతాలను కలిగి ఉన్న ఇతర విభాగాలు . అనుభవం : కనీసం 3 సంవత్సరాల " సంబంధిత డొమైన్‌లో ప్రభుత్వం / ప్రభుత్వేతర సంస్థలతో కలిసి పనిచేసిన అనుభవం. 5 ) పోస్ట్ పేరు : %మీూ% (మల్టీ టాస్కిన్ స్టాఫ్) ఖాళీల సంఖ్య – 1 పదవ తరగతి, ఇంటెర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలి. ఏదైనా గుర్తింపు కలిగిన బోర్డ్ నుండి కంప్యూటర్ సర్టిఫికేట్ కలిగి ఉండాలి. పై ఉద్యోగాలకు అభ్యర్థుల వయోపరిమితి 25 సం" నుండి 35 సం" ఎస్టి, ఎస్సీ, బీసీ అభ్యర్థులకు 5సం" సడలింపు ఉంటుంది. అభ్యర్థులు అప్లికేషన్ ఫారాలను ఈనెల 12 నుండి స్వీకరించ బడతాయని, అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటా ఫామ్ తో పాటు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తీసుకొని సంబంధిత సర్టిఫికేట్ జత చేసి కలెక్టరేట్ లోని మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయం రూమ్ నెంబర్ %ూ% – 9 లో దరఖాస్తు ఫారమ్‌ను సమర్పించవలెను. దరఖాస్తులను సమర్పించడానికి చివరి రోజు ఈనెల 26 మరింత సమాచారం కొరకు మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయమును సంప్రదించాలని, టెలిఫోన్ నెంబర్లను 9866168198 ,919849672296 , సంప్రదించాలన్నారు .

## తండ్రి వాచ్ మెన్ - కూతురు స్టేట్ ఫస్ట్ ర్యాంకర్



మంచిర్యాల టౌన్, మే 11, ప్రజాపాలన: మంచిర్యాల పట్టణం జన్మభూమి నగర్ లోని ఒక్క అపార్ట్ మెంట్ కి వాచ్ మెన్ గా పనిచేస్తున్న శ్రీరాముల వెంకటేష్ - రాజేశ్వరి దంపతుల కూతురు హరిత మందమర్రిలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకులంలో ఇంటర్ ఫస్టియర్ చదువుతూ ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో ఎం.పి.సి గ్రూప్ లో 468/470 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఆమెను అభినందిస్తూ బి.సి. సంక్షేమ మంత్రి గంగుల కమలాకర్ ఈ నెల 10వ తేదీన సచివాలయానికి పిలిపించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా హరిత మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన వేమనపల్లి మండలంలోని చామనపల్లి మా స్వగ్రామం జీవనోపాధి కోసం మంచిర్యాలకు రావడం మా తల్లిదండ్రులు కష్టపడి పని చేస్తున్న వారిని చూసి ఎలాగైనా మంచిగా చదువుకోవాలని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకులంలో సీటు సంపాదించి కష్టపడి చదివి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించడం చాలా ఆనందంగా ఉంది ముఖ్యంగా సచివాలయంలో మంత్రి చేత సన్మానం జరగడం తో మా తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేవు అని అన్నారు. మరెన్నో ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగం సంపాదించి మా అమ్మానాన్నల కలలను సాకారం చేస్తాను అని తెలిపారు.

## ఉపాధి హామీ పథకంలో వికలాంగులకు జాబ్ కార్డ్ ఇచ్చి పని కల్పించాలి




ఇబ్రహీంపట్నం మే తేది 11ప్రజాపాలన ప్రతినిధి :ఉపాధి హామీ పథకంలో వికలాంగులకు జాబ్ కార్డ్ ఇచ్చి పని కల్పించాలని,ఆసరా పెన్షన్ల మంజూరుకు ఆదాయ పరిమితి నిబంధన విధించే జివో 17ను వెంటనే రద్దు చేయాలని, వికలాంగుల పెన్షన్ 10 వేలకు పెంచాలనీ ఎన్ పి ర్ డి రాష్ట్ర కార్యదర్శి ఏం అడివయ్య డిమాండ్ చేశారు. ఈరోజు ఎన్ పి ర్ డి సమావేశం ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డ్ లో జిల్లా ప్రదాన కార్యదర్శి జేర్కోని రాజు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 43.02 లక్షల మంది వికలాంగులు ఒక్కటి కంటే ఎక్కువ వైకల్యాలు కలిగిన వారు ఉన్నారని అన్నారు. రాష్ట్ర జనాభాలో 12.02శాతం వికలాంగులు ఉన్నారని అన్నారు. జనాభా పెరుగుదలకు అనుగుణంగా సంక్షేమ పథకాల్లో 12 శాతం వికలాంగులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవులలో వికలాంగులకు రిజర్వేషన్స్ కలిపించెందుకు ప్రత్యేక చట్టం చేయాలనీ డిమాండ్ చేశారు వికలాంగుల కుటుంబాలకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలనీ అన్నారు .వైకల్య ధృవీకరణ పత్రం సదరం క్యాంపుల ద్వారా అర్హులైన వికలాంగులందరకి ఇవ్వాలని అన్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి చేత అబ్దుల్లా పుర్ మెట్టు మండలం పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీకి చెందిన సి.యచ్ నర్మదాకు యన్పరడి సభ్యత్వం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రుపల జంగయ్య మహిళ విభాగం నాయకురాలు తాళ్ళ నిర్మల బుస్సు పాండు రంగారెడ్డి అబ్దుల్లా పుర్ మెట్టు మండలం అధ్యక్షుడు అంతటి మహేశ్ గౌడ్ ప్రదాన కార్యదర్శి గ్యార జంగయ్య మండల కమిటీ సభ్యులు విరేశం యాదయ్య రమేష్ ఇబ్రహీంపట్నం మండల నాయకులు కాగు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## బన్నే శ్రీశైలం వివాహానికి హాజరైన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహింపట్నం మే తేది 11 ప్రజాపాలన ప్రతినిధి :స్థానిక యాచారం మండల్ కేంద్రం లో సాయి చారణం ఫంక్షన్ హాల్ లో మేడిపల్లి గ్రామం చెందిన బి ఆర్ ఎస్ పార్టీ విద్యార్థి విభాగం యాచారం మండల అధ్యక్షుడు బన్నే శ్రీశైలం వివాహానికి బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ,సీనియర్ నాయకులు క్యామ మల్లేష్,బిరాస నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి తదితరులు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాచారం మండల్ అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్,మంచాల పార్టీ అధ్యక్షులు చీరాల రమేష్, పాచ్చ భాష, రాజు నాయక్, యాదయ్య,యూత్ అధ్యక్షులు నియోజకవర్గం జెర్కొని రాజు, బి ఆర్ ఎస్ వి. విద్యార్థి విభాగం ఇబ్రహింపట్నం నియోజకవర్గ అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీటీసీ శివలీలా రమేష్,వార్డ్ సభ్యులు సురేందర్ రెడ్డి యూత్ నాయకులు జీవిన్ రెడ్డి,కాజు, శివ సాయి,నెట్టు బీరఫ,గణేష్,చోట్ బాయ్, అమీర్,ప్రవీణ్ గౌడ్, ఎం కరుణాకర్, వెంకటేష్, సాయి జల నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి



ఇబ్రహీంపట్నం మే తేది11 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెయ్ యార్డులో సాగర్ రోడ్డు నుండి బృందావన్ కాలనీ వరకు సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చెంద్రయ్య, వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ స్రవంతి, వైస్ చైర్మన్ యాదగిరి, సెక్రటరీలు సంతోష్, శ్రీనివాస్, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షోరూమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి



ఇబ్రహింపట్నం మే తేది 11 ప్రజాపాలన ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన మహాలక్ష్మీ హీరో షోరూమ్ ను రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ , స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రూ18 లక్షలతో అప్రోచ్ రోడ్డు పనులు ప్రారంభోత్సవం




మేడిపల్లి, మే11 (ప్రజాపాలన ప్రతినిధి): రామంతాపూర్ డివిజన్ ప్రగతి నగర్లో మెయిన్ రోడ్డు నుండి కాలనీ వైపు రూ18 లక్షలతో అప్రోచ్ రోడ్ పనులను స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మెయిన్ రోడ్డు నుండి ప్రగతి నగర్ లోపలికి వెళ్లే కాలనీ వాసుల అందరికీ ఈ రోడ్డు వెడల్పు చేయడం వల్ల అందరికీ సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే, కార్పొరేటర్ ప్రగతి నగర్లో పర్యటించి స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకట్రావు, ప్రగతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వెంకట్ రెడ్డి,బొబ్బల వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఈఈ నాగేందర్, డీఈ నాగమణి, ఏఈ శ్వేత, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, బద్దం భాస్కర్ రెడ్డి, గరిక సుధాకర్, గంగిడి కృష్ణారెడ్డి, రామంతపూర్ డివిజన్ బి పార్టీ అధ్యక్షుడు ఎండి ముస్తాక్, సూరం శంకర్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## తెల్ల పాలెం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ



ఎర్రుపాలెం మే11 గురువారం (ప్రజా పాలన ప్రతినిధి ):మండల పరిధిలోని తెల్ల పాలెం గ్రామం పంచాయతీలో గల యుపిఎస్ స్కూల్ నందు కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ దేవరకొండ శిరీష ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకొని .తమ జీవితాల్లోవెలుగులు నింపుకోవాలని తెలియజెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, డాక్టర్లు ,నర్సులు, స్థానిక సర్పంచ్ పెరుగు రామకృష్ణ ,ఉపసర్పంచి, మరియు ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## “ఎన్టీఆర్ 30” నుంచి కూడా ఆల్మోస్ట్ ట్రీట్.?




ప్రస్తుతం యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న భారీ ఇండియన్ సినిమా కోసం అందరికీ తెలిసిందే. ఎన్టీఆర్ కెరీర్ లో 30వ సినిమాగా ఇది రాబోతుండగా సెన్సేషనల్ హైప్ నెలకొంది. మరి ఈ చిత్రం అయితే ఎన్టీఆర్ కొరటాల కాంబోలో కూడా రెండో సినిమా కావడంతో ఫ్యాన్స్ లో మరింత ఆసక్తి నెలకొంది. ఇక ఈ భారీ హాలీవుడ్ లెవెల్ యాక్షన్ హంగులతో తెరకెక్కిస్తుండగా ఎన్టీఆర్ బర్త్ డే కోసం అయితే అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.అయితే ఈ చిత్రం నుంచి ట్రీట్ ని ఎన్టీఆర్ బర్త్ డే కానుకగా రానుండగా ఇది వీడియో ట్రీట్ కూడా కావచ్చని తెలుస్తుంది. ఇది వరకు పోస్టర్ లాంటిదే రావచ్చని బజ్ ఉంది. కానీ వీడియో లాంటిది కూడా రావచ్చని ఇప్పుడు తెలుస్తుంది. మరి దీనిపై అయితే అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి అనిరుద్ సంగీతం అందిస్తుండగా ఎన్టీఆర్ ఆర్ట్స్ మరియు యువసుధ ఆర్ట్స్ వారు నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

## ఇంట్రెస్టింగ్ గా ఆకట్టుకుంటున్న సుధీర్ బాబు ‘హరోం హర’ ఫస్ట్ ట్రిగ్గర్ గ్లింప్స్




ప్రస్తుతం అమృతం ఫేమ్ హర్షవర్ధన్ దర్శకత్వంలో మామా మశ్చీంద్ర అనే మూవీ చేస్తోన్న నైట్రో స్టార్ సుధీర్ బాబు, మరోవైపు యువ దర్శకుడు జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో నటిస్తున్న మూవీ హరోం హర. ది రివోల్ట్ అనే ట్యాగ్ లైన్ తో రూపొందుతోన్న ఈ మూవీ నుండి ఫస్ట్ ట్రిగ్గర్ పేరుతో గ్లింప్స్ టీజర్ ని కొద్ది సేపటి క్రితం మేకర్స్ యూట్యూబ్ లో విడుదల చేసారు. ఆకట్టుకునే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, విజువల్స్, యాక్షన్ తో ఈ టీజర్ ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటోంది. శ్రీ సుబ్రమణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు ఈ మూవీని నిర్మిస్తున్నారు1989 చిత్తూరు జిల్లా కుప్పంలో సాగె కథగా రూపొందిన ఈ మూవీ ట్రిగ్గర్ గ్లింప్స్ లో ‘అందరూ పవర్ కోసం గన్ పట్టుకుంటారు, కానీ ఇది యాడాడో తిరిగి నన్ను పట్టుకుంది’ అంటూ సుధీర్ బాబు పలికిన డైలాగ్ బాగుంది. మొత్తంగా అయితే హరోం హర టీజర్ అందరినీ అలరించడంతో పాటు మూవీ పై మంచి అంచనాలు అయితే క్రియేట్ చేస్తోంది. కాగా ఈ భారీ పాన్ ఇండియన్ మూవీకి చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తుండగా దీనిని తెలుగు, తమిళ, హిందీ భాషల్లో గ్రాండ్ గా డిసెంబర్ 22న థియేటర్స్ లో విడుదల చేయనున్నారు.

# అఖిల్.. రూటు మారేలా ఉంది!



ఏజెంట్ మూవీతో కెరియర్ లో బిగ్గెస్ట్ డిజాస్టర్ ని అక్కినేని యువ హీరో అఖిల్ తన ఖాతాలో వేసుకున్నాడు. 80 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమా టోటల్ కలెక్షన్స్ 10 కోట్లు కూడా దాటలేదు. దీనిని బట్టి డిస్టిబ్యూటర్స్ ని నిర్మాత అనిల్ సుంకరని ఈ మూవీ ఏ స్థాయిలో ముంచిందో అర్ధం చేసుకోవచ్చు. ఏజెంట్ చిత్రం కోసం అఖిల్ తన వయస్సుకి మించి భారీకాయంతో కండలు చూపించ డం కోసం చాలా కష్టపడ్డాడు.అతని కష్టం మూవీలో అఖిల్ లుక్స్ లో సినిమా కోసం చేసిన సాహసాలలో స్పష్టంగా కనిపిస్తోంది. అయితే ఎంత కష్టపడిన కంటెంట్ లో దమ్ము లేకపోతే మూవీ ఆడదని ఏజెంట్ ప్రూవ్ చేసింది. ఇక ఈ మూవీ డిజాస్టర్ మూడ్ నుంచి బయటపడటానికి అఖిల్ దుబాయ్ వెళ్ళిపోయాడు. వారం రోజులు అక్కడ స్పెండ్ చేసి మరల తిరిగి వచ్చాడు.అయితే ఇకపై తన సినిమాల విషయంలో అఖిల్ ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలని అనుకుంటున్నాడంట. ముఖ్యంగా భారీ బడ్జెట్ ఓవర్ హైప్ మూవీస్ కాకుండా కంటెంట్ బేస్డ్ తో తనని తాను హీరోగా ప్రూవ్ చేసుకునే కథలపై దృష్టి పెట్టనున్నాడని తెలుస్తోంది. స్లో ఫేజ్ లోనే నడుస్తూ ముందు ఎస్టాబ్లిష్ అయ్యే కథలపై ఫోకస్ పెట్టాలని డిసైడ్ అయినట్లు ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది.బలమైన కథలతో మినిమమ్ బడ్జెట్ లతోనే సినిమాలు చేస్తూ ప్రేక్షకులకి రీచ్ అవ్వాలని మెంటల్ గా ఫిక్స్ అయ్యా డంట.దానికి అనుకుగుణంగానే కథల ఎంపిక గురించి ఆలోచిస్తున్నట్లు బోగట్టా. యూవీ క్రియేషన్స్ లో కొత్త దర్శకుడుతో అఖిల్ ఒక సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. అయితే దీనిని కూడా ఓవర్ బడ్జెట్ లో కాకుండా తన మార్కెట్ ని దృష్టిలో పెట్టుకొని కంటెంట్ ని ఎలివేట్ చేసే స్థాయిలో పెడితే చాలని చెప్పాడని టాక్ వినిపిస్తోంది. అలాగే ఎవరైనా కథలు చెప్పడానికి వచ్చిన కూడా తన ఎలివేషన్ కంటే కంటెంట్ ఎలివేషన్ ఉండే కథలనే వినడానికి ఆసక్తి చూపిస్తున్నాడు అనే ప్రచారం నడుస్తోంది.

# డైరెక్టర్ లిరిస్ట్ అవతారం..?



డైరెక్టర్ అంటే కేవలం డైరెక్షన్ మాత్రమే కాకుండా మిగతా వాటిల్లో కూడా తమ టాలెంట్ చూపిస్తుంటారు. ఈమధ్య ఒక్క డైరెక్షన్ మాత్రమే చేసే దర్శకులు తక్కువ అని చెప్పొచ్చు. ఈ క్రమంలో ఒక యువ దర్శకుడు వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తున్నాడు. తన సినిమాలో పాటలను కూడా ఒకటి రెండు తాను రాస్తూ వస్తున్నాడు.ఇంతకీ ఎవరా డైరెక్టర్ కం లిరిసిస్ట్ అంటే ఇంకెవరు శివ నిర్వాణ అని తెలుస్తుంది. నానితో నిన్ను కోరి సినిమా తీసిన శివ నిర్వాణ ఆ సినిమా డైరెక్షన్ తో పాటుగా ఒక పాట కూడా రాశాడు. ఆ తర్వాత నాగ చైతన్య సమంత తో కలిసి తీసిన మజిలీ కూడా తన రైటింగ్ టాలెంట్ చూపించాడు.థర్డ్ మూవీ నానితో టక్ జగదీష్ తీసిన శివ నిర్వాణ ఆ సినిమాలో ఒక స్పెషల్ సాంగ్ రాశాడు. ఇక లేటెస్ట్ గా విజయ్ దేవరకొండతో ఖుషి సినిమా చేస్తున్న శివ నిర్వాణ ఆ సినిమాలో కూడా తన లిరిక్స్ తో మెప్పించాలని చూస్తున్నాడు.నువ్వే నా రోజా అంటూ ఖుషి నుంచి వచ్చిన ఫస్ట్ సాంగ్ ప్రేక్షకులను అలరిస్తుంది. ఈ సాంగ్ రాసింది శివ నిర్వాణ. సినిమాకు హెషం అబ్దుల్ వాహాబ్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ సినిమా మొదటి సాంగ్ శివ నిర్వాణ రాశాడు.డైరెక్షన్ మాత్రమే కాకుండా ఇలా రైటింగ్ టాలెంట్ తో మెప్పిస్తూ లిరిసిస్ట్ గా కూడా తన ప్రతిభ చాటుతున్నాడు శివ నిర్వాణ. తనకు సందర్భానికి కావాల్సిన పాట తనే రాస్తే బాగుంటుంది అని అనుకుంటున్నాడో లేక డైరెక్టర్ గా కాకుండా లిరిసిస్ట్ గా కూడా తన టాలెంట్ చూపించాలని సీరియస్ గా ఫిక్స్ అయ్యాడో కానీ శివ లోని ఈ టాలెంట్ ప్రేక్షకులను అలరిస్తుంది. వరుస ఫ్లాపుల్లో ఉన్న విజయ్.. శాకుంతలంతో నిరాశపరచిన సమంత.. టక్ జగదీష్ తో ఫెయిల్ అయిన శివ నిర్వాణ ఇలా ముగ్గురికి ఖుషి సినిమా సక్సెస్ చాలా అవసరం. సెప్టెంబర్ 1న రిలీజ్ అవుతున్న ఈ సినిమా నేషనల్ వైడ్ ఆడియన్స్ ని ఇంప్రెస్ చేయాలని చూస్తున్నారు. మరి సినిమా ఆశించిన స్థాయిలో ఉంటుందా లేదా అన్నది చూడాలి.

## ట్రెండింగ్‌లో దూసుకుపోతోన్న ఖుషి ఫస్ట్ సింగిల్




శివ నిర్వాణ దర్శకత్వంలో సమంత విజయ్ దేవరకొండ జోడీ గా తెరకెక్కుతోన్న ప్రేమకథా చిత్రం ఖుషి. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. చాలా రోజుల తర్వాత సమంత చేస్తోన్న ప్యూర్ లవ్ స్టోరీ చిత్రం ఇదే కావడం. అలాగే లైగర్ లాంటి డిజాస్టర్ తర్వాత రౌడీ స్టార్ నుంచి రాబోతున్న మూవీ కావడంతో ఖుషి పై మంచి హైప్ ఉంది.గీతా గోవిందం స్టైల్ లో బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందని అంచనా వేస్తున్నారు. పాన్ ఇండియా రేంజ్ లో ఈ మూవీని శివ నిర్వాణ ఆవిష్కరిస్తున్నారు. ఇదిలా ఉంటే రౌడీ స్టార్ విజయ్ బర్త్ డే కానుకగా ఖుషి చిత్రం నుంచి ఫస్ట్ సింగిల్ ని రిలీజ్ చేశారు. ఈ సాంగ్ ఇప్పుడు యుట్యూబ్ లో టాప్ ట్రెండింగ్ లో దూసుకుపోతోంది.ఈ విషయాన్ని పోస్టర్ వేసి చిత్ర యూనిట్ కన్ఫర్మ్ చేసింది. యుట్యూబ్ లో వరల్డ్ టాప్ ఆల్బమ్ లిస్టులో ఖుషి తెలుగు వెర్షన్ సాంగ్ టాప్ 4లో ఉండగా హిందీ వెర్షన్ సాంగ్ 8వ స్థానంలో ఉండటం విశేషం. దీనిని బట్టి ఈ సాంగ్ కి ఏ స్థాయిలో రెస్పాన్స్ వస్తుందో ఊహించుకోవచ్చు. శివ నిర్వాణ ఈ పాటకి సాహిత్యం అందించగా మ్యూజిక్ డైరెక్టర్ హిషామ్ అబ్దుల్ వాహబ్ స్వరపరిచి అతనే పాటని ఆలపించారు.మెలోడీయస్ గా సాగే ఈ సాంగ్ కి మంచి స్పందన వస్తూ అన్ని భాషలలో కలిపి 15 మిలియన్ వ్యూస్ ని సొంతం చేసుకోవడం విశేషం. నా రోజా నువ్వే.. నా దిల్ సే నువ్వే నా అంజలి నువ్వే గీతాంజలి నువ్వే” అంటూ సాగే ఈ పాటలో మణిరత్నం సినిమాలు అన్నింటిని కలిపి లెరిక్స్ గా మార్చి రాయడం విశేషం. ఈ సాంగ్ ద్వారా శివ నిర్వాణలో మంచి లెరిక్ రైటర్ కూడా ఉన్నాడని ప్రూవ్ చేసుకున్నాడు. మూవీ థీమ్ ని ప్రెజెంట్ చేస్తూనే ఆహ్లాదంగా ఉండటంతో ఈ సాంగ్ కి యుట్యూబ్ లో విశేష మైన ఆదరణ వస్తోన్నట్లు తెలుస్తోంది. ఇక ఫస్ట్ సింగిల్ సూపర్ హిట్ కావడంతో ఖుషి సినిమా పై మరింత హైప్ పెరిగిందని చెప్పాలి. ప్రేమ కథలని డీల్ చేయడంలో శివ నిర్వాణ బెస్ట్ అని ఇప్పటికే ప్రూవ్ చేసుకున్నాడు. ఈ మూవీతో మరో హిట్ ని తన ఖాతాలో వేసుకుంటాడెమో చూడాలి.

# “కంగువ” నుంచి సూర్య షాకింగ్ లుక్ వైరల్.!




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య శివకుమార్ హీరోగా దిశా పటాని హీరోయిన్ గా దర్శకుడు శివతో చేస్తున్న భారీ పాన్ ఇండియా సినిమా “కంగువ” కోసం అందరికీ తెలిసిందే. కోలీవుడ్ సినిమా నుంచి నెక్స్ట్ భారీ హైప్ ఉన్న సినిమాగా ఇది తెరకెక్కుతుండగా ఓ యూనిక్ సబ్జెక్టు గా అయితే ఈ సినిమా రాబోతుంది. ఇక ఇదిలా ఉండగా ఈ భారీ సినిమా షూటింగ్ శరవేగంగా తెరకెక్కుతూ ఉండగా ఇప్పుడు సూర్య నుంచి ఓ షాకింగ్ లుక్ వైరల్ గా మారింది. అయితే ఇప్పుడు పీరియాడిక్ బ్యాక్ డ్రాప్ లో సీన్స్ ని మేకర్స్ తెరకెక్కిస్తుండగా ఈ సీన్స్ లో సూర్య లుక్ ఊహించని రీతిలో ఉందని చెప్పాలి. సూర్య ముందు ఫిజిక్ తో పోలిస్తే పెరిగి అసలు పోల్చుకోలేని రీతిలో కనిపించడం ఫ్యాన్స్ కి కూడా ఆశ్చర్యకరంగా మారింది. లుక్స్ పరంగా సూర్య ఇది వరకు ఎన్నో సినిమాల్లో ఎన్నో ప్రయోగాలు తెలిసిందే. ఇప్పుడు మళ్ళీ చాలా ఏళ్ళకి కంగువ కోసం ఈ రేంజ్ లో ఛేంజ్ చూపించడం షాకింగ్ గా మారింది.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part ‘A’), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989